www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -192 మంగళవారం14 అక్టోబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Disirtcts

# హాస్టళ్లకు రూ.60 కోట్లు



## సంక్షేమ వసతి గహాల సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి

**జీతాలు, సదుపాయాలు, మరమ్మతులకు కేటాయింపు**

**విద్యార్థులు, ఉద్యోగులు, సిబ్బందికి ఫేషియల్ రికగ్నిషన్**

**వైద్య కళాశాలలతో హాస్టళ్లకు లింక్**

**విద్యార్థులకు వైద్య పరీక్షలుఆహార నాణ్యత తనిఖీ**



**హైదరాబాద్, అక్టోబర్13ప్రజావినికిడి** రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. పూర్తిస్థాయి డేటాతో సంక్షేమ హాస్టళ్ల వ్యవస్థలో అకౌంటబిలిటీ ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. హాస్టళ్లలో విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని పూర్తిగా ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ పరిధిలోకి తీసుకురావాలన్నారు. సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారుల తో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ విభాగాల పనితీరు, పథకాల అమలుపై ఈ సమావేశంలో చర్చించారు. విద్యార్థులకు అందించే భోజనం క్వాలిటీ చెక్‌కు టెక్నాలజీని ఉపయోగించుకోవాలని.. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టిక ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

మిగతా 2లో.

# ప్రధాని మోడీతో చంద్రబాబుభేటీ

## ఎపి పర్యటనకు ప్రత్యేకంగా ఆహ్వానం



న్యూఢిల్లీ, **అక్టోబర్13ప్రజావినికిడి** ఢిల్లీ వెళ్లిన సిఎం చంద్రబాబు నాయుడు ప్రధాని నరేంద్రమోదీతో భేటీ అయ్యారు. 45 నిమిషాల పాటు ఈ భేటీ జరిగింది. వివిధ అంశాలపై చర్చించారు. సీఎం వెంట కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు ఉన్నారు. కర్నూలులో ఈ నెల 16న 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' కార్యక్రమానికి, విశాఖలో జరిగే సీఐఐ సదస్సుకు ప్రధానిని చంద్రబాబు ఆహ్వానించారు. ప్రజాసేవలో 25 ఏళ్లు గడిచిన సందర్భంగా ప్రధానికి అభినందనలు తెలిపారు. జీఎస్టీ సంస్కరణలపై ఏపీ తరఫున ప్రధానికి కృతజ్ఞతలు చెప్పినట్లు భేటీ అనంతరం చంద్రబాబు చెప్పారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇదిలావుంటే 16న సిఎం శ్రీశైలం పర్యటన ఖరారు అయ్యింది. ఈ మేరకు ఏర్పాట్లు కూడా చేస్తున్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నోటిఫికేషన్ విడుదల

- 21 వరకు నామినేషన్ల స్వీకరణ
- 22న నామినేషన్ల పరిశీలన
- 24న నామినేషన్ల ఉపసంహరణ గడువు




హైదరాబాద్, **అక్టోబర్13ప్రజావినికిడి** హైదరాబాద్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదలైంది. ఈ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల కావడంతో నామినేషన్ల పర్వం మొదలయ్యింది. నామినేషన్లను స్వీకరించడానికి చివరి తేదీ అక్టోబర్ 21 మంగళవారంగా నిర్ణయించింది. . అలాగే నామినేషన్ల పరిశీలన అక్టోబర్ 22 బుధవారం నాడు జరుగుతుంది. అభ్యర్థిత్వం ఉపసంహరణకు చివరి తేదీగా అక్టోబర్ 24 శుక్రవారంగా నిర్ణయించారు. పోలింగ్ నవంబర్ 11న నిర్వహిస్తారు. అలాగే ఓట్ల లెక్కింపు నవంబర్ 14న జరిపి అదేరోజు ఫలితం ప్రకటిస్తారు. అభ్యర్థులు తమ నామినేషన్లను

మిగతా 2లో.

# జైళ్లశాఖ పనితీరు అద్భుతం

**ఖైదీలకు బీమా..కుటుంబ సభ్యులకు రుణాలు**

**ఖైదీల పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లల్లో చదువులు**

**చర్లపల్లి జైలను సందర్శించిన కేంద్రమంత్రి**

**డిజి సౌమ్యా మిశ్రాను అభినదించిన మంత్రి బండి సంజయ్**

హైదరాబాద్, **అక్టోబర్13ప్రజావినికిడి** ఖైదీల సంక్షేమంలో చర్లపల్లి జైలులో చేపడుతున్న సంస్కరణలు దేశానికి ఆదర్శంగా నిలుస్తాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఖైదీలకు బీమా సౌకర్యం కల్పించడంతోపాటు, వారి కుటుంబ సభ్యులకు వడ్డీలేకుండా రుణ సదుపాయం కల్పించడం అభిందనీయమన్నారు. మహిళా ఖైదీల పిల్లలను ప్రైవేట్ స్కూళ్లలో చదవిస్తూ ఫీజులను కూడా జైళ్ల శాఖ

మిగతా 2లో.



# బిజెపికే గెలుపు అవకాశాలు

- **జూబ్లీహిల్‌లో కాంగ్రెస్ గుర్తుతో మజ్లిస్ పోటీ**
- **బిఆర్ఎస్, కాంగ్రెస్‌ల తీరును ప్రజలు గుర్తించారు**
- **నేడు అభ్యర్థిని ప్రకటిస్తామన్న రామచంద్రరావు**



**హైదరాబాద్, అక్టోబర్13ప్రజావినికిడి** :జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదలైంది.

# అద్భుతంగా మేడారం అభివృద్ధి

- **మంత్రి సీతక్కతో కలసి మేడారం పనులపై సమీక్ష**
- **70 కోట్ల కాంట్రాక్ట్ కోసం కక్కుర్తి పడే మనిషిని కాదు**
- **మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి వ్యాఖ్య**



ములుగు, **అక్టోబర్13ప్రజావినికిడి** :మేడారం అభివృద్ధికి రూ.212 కోట్ల నిధులతో మాస్టర్ ప్లాన్ రూపొందించాంమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నిధులు ఎక్కువైనా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాంమని, మేడారంలో భక్తులకు అన్ని రకాల సదుపాయాలు ఉండాలని సూచించారు

మిగతా 2లో.

# సిబిఐ విచారణ

**కరూర్ తొక్కిసలాట ఘటన**

**సిబిఐ విచారణకు సుప్రీం ఆదేశం**

**జస్టిస్ అజయ్ రస్తోగి నేతృత్వంలో త్రిసభ్య కమిటీ ఏర్పాటు**



2లో.

# కాంగ్రెస్ రాకతో అభివృద్ధి వెనక్కి

- **అత్యంత అవినీతి రాష్ట్రంగా తెలంగాణ**
- **ఏపని చేయాలన్నా పర్సెంటీజీలు వసూళ్లు**
- **ఉప ఎన్నికలో జూబ్లీహిల్స్ సురుకు తగలాలి**
- **పార్టీ కార్యకర్తల భేటీలో హరీష్ రావు**

హైదరాబాద్, **అక్టోబర్13ప్రజావినికిడి**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణను అత్యంత అవినీతి రాష్ట్రంగా మార్చేశారని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి నేత హరీశ్‌రావు విమర్శించారు. ఏ పని జరగాలన్నా కాంగ్రెస్ నేతలు కమీషన్లు అడుగుతున్నారని ఆరోపించారు. రహమత్‌నగర్‌లో పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌ను ఓడిస్తేనే ఆరు గ్యారంటీలు అమలవుతాయి.



మిగతా 2లో.

# కాంగ్రెస్ అధికార దుర్వినియోగం

**జూబ్లీహిల్స్ 20 వేల దొంగ ఓట్ల నమోదు**

**: ఎన్నికల సంఘానికి కేటీఆర్ ఫిర్యాదు**



2లో.

# అద్భుతంగా మేడారం అభివృద్ధి





.(మొదటి పేజీ తరువాయి)
అభివృద్ధి పనులపై అందరి సూచనలు తీసుకుంటాం. కేవలం ప్రాంగణం అభివృద్ధి కోసమే రూ.101 కోట్లు కేటాయించామన్నారు. ఎంత ఖర్చయినా సరే.. మేడారం ప్రాంగణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతాం అని తెలిపారు. మేడారం అభివృద్ధి పనులను మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి పరిశీలించారు. మేడారం గద్దెల ప్రాంగణ పునర్నిర్మాణ పనులపై అధికారులతో సమీక్షించారు. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తుల భద్రత, రక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఆధునీకరణ పనులు చేస్తున్నట్లు తెలిపారు మంత్రి. 90 రోజుల్లో పనులు పూర్తి చేస్తామని అన్నారు. రాతి కట్టడాలకు కావల్సిన గ్రానైట్ పొరుగు రాష్ట్రాల నుండి తెప్పిస్తున్నట్లు చెప్పారు. శాశ్వత ప్రతిపాదకన పనులు చేస్తున్నామని అన్నారు. ఆదివాసీల ఆచార సంప్రదాయాలకు విఘాతం కలుగకుండా నిర్మాణాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. గత జాతరకు కోటిమంది భక్తులు హాజరయ్యారని.. ఈసారి భక్తుల సంఖ్య డబుల్ అవుతుందని అంచనాలు వేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇక ఇటీవల తనపై వచ్చిన విమర్శలపై కూడా మంత్రి పొంగులేటి స్పందించారు. నేను ఏంటో అందరికీ తెలుసు. రూ.70 కోట్ల కాంట్రాక్టు కోసం తాపత్రయపడే అవసరం లేదు. నాపై సహచర మంత్రులు ఫిర్యాదు చేశారంటే నమ్మబుద్ధి కావడం లేదు. నా మీద ఫిర్యాదు చేయడానికి అసలు ఏం ఉంది. సీతక్క, సురేఖ ఇద్దరూ సమ్మక్క-సారక్కలాగ పనిచేస్తున్నారని పొంగులేటి అన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనపై మంత్రి కొండా సురేఖ ఫిర్యాదు చేశారని అనుకోవటం లేదని అన్నారు. తనపై ఫిర్యాదు చేయటానికి ఏముంటుందని అన్నారు. రూ.70 కోట్ల కాంట్రాక్ట్ కోసం తాపత్రయ పడే అంత అవసరం తనకు లేదన్నారు. అయితే తన శాఖలో, వరంగల్ జిల్లా రాజకీయాల్లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పెత్తనం చేస్తున్నారని, ఆయన జోక్యం మితిమీరుతోందని దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, ఆమె భర్త కొండా మురళి శనివారం కాంగ్రెస్ అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారని మంత్రి పీఆర్ఓ మీడియాకు ఒక ప్రకటనలో తెలిపిన విషయం తెలిసిందే.

# కాంగ్రెస్ రాకతో అభివృద్ధి వెనక్కి

(మొదటి పేజీ తరువాయి)
మా హయాంలో పేదల కోసం బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశాం. అక్కడ పనిచేసే వైద్యులు, సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదు. ఔషధాలు కూడా ఉండటం లేదు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లే కూలుస్తున్నారు.. పెద్దలవి కూల్చడం లేదని హరీశ్‌రావు ఆరోపించారు. ఆరు గ్యారంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హామీలు ఇచ్చిందని.. 700 రోజులు దాటినా వాటిని అమలు చేయడం లేదని.. అందుకే అందుకే రేవంత్ రెడ్డికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సురుకు తగలాలని ప్రజలు కోరుకుంటున్నారని హరీశ్‌రావు అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక చాలా ముఖ్యమైన ఎన్నిక అని..యావత్ తెలంగాణ ప్రజలు జూబ్లీహిల్స్ వైపు చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ చిత్తు చిత్తుగా ఓడితే రేవంత్ రెడ్డికి కనువిప్పు కలుగుతుందని రాష్ట్ర ప్రజలు చూస్తున్నారన్నారు. లేకుంటే ఆరు గ్యారెంటీలు ఎగ్గొట్టినా, హామీలు అమలు చేయకపోయినా, హైడ్రా పేరిట పేదల ఇండ్లు కూల్చినా నాకే ఓటు వేశారని రేవంత్ అంటాడని చెప్పారు. ఉద్యోగాలు రావాలన్నా.. పింఛన్లు రావాలన్నా, పథకాలు అమలు కావాలన్నా, హైడ్రా ఆగాలన్నా బీఆర్ఎస్ పార్టీ గెలవాలి, మాగంటి సునీతా గెలవాలన్నారు. రెండేళ్లలో రేవంతు రెడ్డి రాష్ట్రాన్ని అవినీతిమయంగా చేసిండని.. కేసీఆర్ ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దితే, అత్యంత అవినీతి రాష్ట్రంగా తయారు చేసిండని మండిపడ్డారు. బిల్డింగ్ పర్మిషన్‌కు స్వేర్ ఫీట్‌కు రూ.75, ఫైనాన్స్ బిల్లు క్లియర్ కావాలంటే 12శాతం కమిషన్ ఇవ్వాలట అంటూ ఆరోపించారు. ఇళ్లు జాగ, భూముల సమస్యలు పరిష్కారం కావాలంటే 40 శాతం భూములు రాసివ్వాలట.. మొత్తం పర్సెంటేజీలు డిసైడ్ చేసిండని ధ్వజమెత్తారు. ఒకప్పుడు తెలంగాణ అంటే పెట్టుబడులకు స్వర్గధామమని.. తెలంగాణ ఏ పథకం ప్రారంభిస్తే దేశం మొత్తం ఆ పథకం ప్రారంభించేదని.. తెలంగాణ అనుసరిస్తే, దేశం ఆచరించేదన్నారు. ఒక రాష్ట్రం ఎట్ల ఉండాలో కేసీఆర్ తయారు చేస్తే, రాష్ట్రం, సీఎం ఎట్ల ఉండగూడదో రేవంతు తయారు చేసిండని విమర్శించారు. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చారని.. గాంధీ టోపీలు పెట్టి ప్రజలను మోసం చేశారని.. కేసీఆర్ 350 బస్తీ దవాఖానలు



ప్రారంభించారని.. ఉచితంగా పరీక్షలు చేసే విధంగా డయాగ్నోస్టిక్స్ సెంటర్లు ప్రారంభిస్తే రేవంత్ ప్రభుత్వం బస్తీ దవాఖానలకు సుస్తీ పట్టించిందని.. ఆరు నెలలుగా బస్తీ దవాఖానల వైద్య సిబ్బంది జీతాలు చెల్లించడం లేదు, మందులు లేవన్నారు. వాళ్లకు జీతాలు ఇవ్వకుండా మీకు వైద్య సేవలు అందకుండా రేవంత్ రెడ్డి చేస్తున్నాడని ధ్వజమెత్తారు. బస్తీ దవాఖానలు చూస్తే కేసీఆర్ గుర్తుకు వస్తారు, కాబట్టి బస్తీ దవాఖానల ఉనికి లేకుండా చేస్తున్నడని.. నీళ్ల బిల్లులు అధికంగా వసూలు చేస్తున్నారన్నారు. కేటీఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్నపుడు 20వేల లీటర్ల వరకు బిల్లులు లేవని.. రేవంతు వచ్చిండు బిల్లులు వసూలు చేస్తున్నారన్నారు. జూబ్లీహిల్స్‌లో గెలుపు మాగంటి సునీతమ్మ గెలుపు మాత్రమే కాదని.. తెలంగాణ ప్రజల గెలుపు అని తెలిపారు. హైడ్రా పెట్టి పెద్దోళ్ల ఇండ్లు కూల్చుతలేదు గానీ, పేదోళ్ల ఇండ్లు కూల్చుతున్నడని.. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి చీఫ్ విప్, గాంధీల ఇండ్లు, భూములు హైడ్రాకు ఎందుకు కనబడటం లేదని.. గరీబోళ్ల ఇండ్లే హైడ్రాకు కనబడుతున్నాయా? అంటూ నిలదీశారు. 'హైడ్రా కతం హోనాహే.. కాంగ్రెస్ కో హరానేహే.. హైడ్రా బంద్ హోనాతో .. మాగంటి సునితమ్మకో జితానాహే' అన్నారు. కాంగ్రెస్ గెలిస్తే మీ ఇండ్ల ముందుకు బుల్డోజర్ వస్తది.. అది రావొద్దు అంటే సునితమ్మను గెలిపించాలని పిలుపునిచ్చారు. ముస్లింలను కాంగ్రెస్ దారుణంగా మోసం చేసిందని.. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మంత్రి ఇవ్వలేదన్నారు. కేసీఆర్ డిప్యూటీ సీఎం, హోం మినిస్టర్ ఇచ్చారని గుర్తు చేశారు. కేసీఆర్, మహమూద్ అలీ ఇద్దరే మొదట మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారన్నారు. షాదీ ముబారక్ కింద తులం బంగారం అన్నాడని.. తులం జాడ లేదు గానీ కల్యాణ లక్ష్మి చెక్కు ఏడాది దాటినా ఇవ్వడం లేదన్నారు. కేసీఆర్ కిట్ బందు, బతుకమ్మ చీర బందు, రంజాన్ తోఫా బంద్, ఓవర్సీస్ స్కాలర్ షిప్ బందు, దళిత బందు బందు, బీసీ బందు బందు, బస్తీ దవాఖాన ఖతం పట్టించారని ఆరోపించారు. హిందు, ముస్లీం అందరం కలిసి హైద్రాబాద్‌ను, తెలంగాణను కాపాడుకోవాలన్నారు. ఇది మాగంటి సునితమ్మ గెలుపు కాదని.. బీఆర్ఎస్ కార్యకర్తల గెలుపు, తెలంగాణ గెలుపుగా అందరం కలిసి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ కార్యకర్తలు బాగా కలిసి పనిచేస్తున్నారని.. కేటీఆర్, తాను జూబ్లిహిల్స్‌ను ఆనుకొని ఉన్నామన్నారు. సునితమ్మకు కుడి, ఎడమ చెయ్యిగా ఉంటామని చెప్పారు. కార్యకర్తలకు ఆపద వస్తే, మెసేజ్ చేస్తే చాలు నేను, తలసాని, కేటీఆర్ ముందుంటామని స్పష్టం చేశారు. ఉద్యమాలు, పోరాటాలు బీఆర్ఎస్ పార్టీకి కొత్తకాదని.. భయపడాల్సిన అవసరం లేదన్నారు. కేసీఆర్ జూబ్లీహిల్స్ గెలిపించి బహుమతిగా ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ క్యాబినెట్‌ను దించి.. మనం కూడా కలిసి కట్టుగా కృషి చేయాలన్నారు. తమ్ముడు విష్ణువర్ధన్ రెడ్డి సునితమ్మకు తమ్ముడిగా ఎంతో కృషి చేస్తున్నారని.. ఎక్కడ చూసినా కేసీఆర్ కు ఓటు వేస్తాం అని అంటున్నారని.. పెద్ద మెజారిటీతో సునీతమ్మను గెలిపించాలని హరీశ్‌రావు కోరారు.

# జైళ్లశాఖ పనితీరు అద్భుతం

(మొదటి పేజీ తరువాయి)
చెల్లించడం గొప్ప విషయమన్నారు. ఈ విషయంలో జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా విజన్ ను అభినందించకుండా ఉండలేమన్నారు. కస్టడీ-కేర్-కరక్షన్ కు సౌమ్య మిశ్రా నిజమైన ఆచరణ రూపమిస్తున్నారని చెప్పారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సోమవారం చర్లపల్లి జైలును సందర్శించారు. జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రాతోపాటు ఆ శాఖ ఉన్నతాధికారులు కేంద్ర మంత్రికి ఘన స్వాగతం పలికారు. చర్లపల్లి జైలులో చేపట్టిన అభివృద్ధి పనులను కేంద్ర మంత్రి పరిశీలించారు. ఖైదీల కోసం ఏర్పాటు చేసిన ఇండస్ట్రీలను, వారు తయారు చేస్తున్నఉత్పత్తులను అడిగి తెలుసుకున్నారు. గోశాలను సందర్శించారు. గోవులకు స్వయంగా తన చేతితో మేత తిన్పించారు. ఒక లేగ ఆవుకు 'క్రిష్ణ' అంటూ నామకరణం చేశారు. జైలు ఆవరణలో ఏర్పాటు చేసిన రిక్రియేషన్ క్లబ్, బంతి పూలవనాన్ని సందర్శించారు. తేనె టీగలతో తేనె ఏ విధంగా పడుతున్నారనే విషయాన్ని స్వయంగా తిలకించారు. అనంతరం ఖైదీల కోసం జైళ్ల శాఖ చేపట్టిన సంస్కరణలను కేంద్ర మంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. ఖైదీల సంక్షేమం, చర్లపల్లి జైలు అభివృద్ధి విషయంలో జైళ్ల శాఖ డీజి విజన్ అద్భుతమని కేంద్ర మంత్రి కొనియాడారు. ఇతర రాష్ట్రాల జైళ్ల శాఖలు సైతం చర్లపల్లి జైలును సందర్శించి సంస్కరణలు అమలు చేసేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ఖైదీలు తయారు చేస్తున్న




ఉత్పత్తులు నాణ్యమైనవిగా ఉన్నందున హైదరాబాద్ లో 'ప్రత్యేకంగా మేళా' నిర్వహించి ఆయా ఉత్పత్తులు ప్రజలకు అందించాలని సూచించారు. జైళ్ల శాఖకు కేంద్రం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్, జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా, చర్లపల్లి జైలు సూపరింటెండ్ శివకుమార్ గౌడ్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 25 ఏళ్ల క్రితం చర్లపల్లి జైలును నిర్మించారని నాటి నుండి నేటి వరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చర్లపల్లి జైలు అభివృద్ధి కోసం ఇప్పటి వరకు రూ.11.60 కోట్లు మంజూరు చేయగా, రూ. 11.30 కోట్లు ఖర్చు చేసి వివిధ అభివృద్ధి పనులను చేపట్టినట్లు పేర్కొన్నారు. సౌమ్య మిశ్రా జైళ్ల శాఖ డీజీగా బాధ్యతలు చేపట్టిన తరువాత విప్లవాత్మకంగా సంస్కరణలు చేపట్టారన్నారు. ఖైదీల కుటుంబ సభ్యులకు వీడియో లింక్ ద్వారా తాము ఉన్న ప్రాంతాల నుండే మాట్లాడే (ములాఖత్) అవకాశాన్ని కల్పించినట్లు తెలిపారు. ఖైదీలకు బీమా సౌకర్యాన్ని వర్తింపజేసినట్లు పేర్కొన్నారు. ఖైదీలు చదువుకునేందుకు విస్తృత అవకాశాలు కల్పించడంతోపాటు చదవు పూర్తయ్యాక డిగ్రీలు కూడా అందజేస్తున్నట్లు తెలిపారు. ఖైదీల ఆరోగ్యంపైనే ప్రత్యేక ద్రుష్టి సారించామని, నిష్ణాతులైన డాక్టర్లను నియమించినట్లు పేర్కొన్నారు. ప్రతి రోజు సగటున 150 మంది వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారని, ప్రతి రోగికి ప్రత్యేక హెల్త్ ప్రొ÷ల్ ను రూపొందించినట్లు వివరించారు. ఖైదీలకు ప్రతిరోజు యోగా, ధ్యానం, పీఈటీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఖైదీలకు స్కిల్ డెవలెప్ మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి ప్రత్యేక శిక్షణ ఇచ్చి వివిధ రంగాల్లో ప్రత్యేకంగా ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు. ఖైదీలు విడుదలైన తరువాత పెట్రోలు బంకుల్లో ఉద్యోగాలు కల్పిస్తూ ప్రతి నెలా రూ.18 వేల చొప్పున కనీస వేతనాలు చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు. అట్లాగే జైళ్ల శాఖ సిబ్బంది సంక్షేమం, ఆరోగ్యం, క్రీడా విషయాల్లో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. క్రీడా పోటీల్లో తెలంగాణ జైళ్ల శాఖ అధికారులు అగ్రగామిగా నిలుస్తున్నారని తెలిపారు. జైళ్ల శాఖ అందిస్తున్న సేవలు, చేస్తున్న అభివృద్ధికి గాను ప్రతిష్టాత్మకమైన స్కోడా అవార్డు వచ్చినట్లు వివరించారు.

# బిజెపికే గెలుపు అవకాశాలు

(మొదటి పేజీ తరువాయి)
ఇందుకు సంబంధించి ప్రధాన పార్టీలు వారి అభ్యర్థుల ఖరారుపై సన్నాహాలు మరింత దూకుడును పెంచాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మాట్లాడుతూ.. అనేక మంది విద్యావంతులు, మేధావులు బీజేపీలో చేరుతున్నారని.. మంగళవారం నాటికి జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థిని ప్రకటిస్తామన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో రామచందర్‌రావు మీడియాతో మాట్లాడారు .అక్కడ కాంగ్రెస్ పోటీ చేస్తుందా, లేక మజ్లిస్ పోటీ చేస్తుందా అనేది ప్రజలు గమనించాలని ఆయన అన్నారు. ప్రస్తుతం మజ్లిస్ అభ్యర్థి కాంగ్రెస్ గుర్తుపై పోటీ చేస్తున్నాడు. హస్తం గుర్తుతోనే పతంగిని ఎగరేస్తున్నారు. ఇది జూబ్లీహిల్స్ ప్రజలను మోసం చేయడమే అని అన్నారు. ఇకపోతే, జూబ్లీహిల్స్‌ను ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని.. అక్కడ ఒక్క ప్రభుత్వ కార్యాలయం కూడా లేదన్నారు. ఇంకా కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని.. అవన్నీ 420 కేసులే అన్నారు. బీజేపీనే గెలిపించాలని ప్రజలను కోరుతున్నామని ఆయన అన్నారు. నిజమైన ప్రతిపక్షంగా మేమే కాంగ్రెస్‌ను నిలదీస్తాం అని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, బిఆర్ఎస్ పార్టీలో గెలిచినవాళ్లు ఆ పార్టీలో ఉంటారో లేదో తెలియదన్నారు. చివరికి వాళ్లు పార్టీ మారక తప్పదని.. పార్లమెంట్ ఎన్నికలలో మరో పార్టీ నుండి బి ఫార్మ్ తీసుకుని పోటీ చేసే పరిస్థితి వస్తుందని అన్నారు. జూబ్లీహిల్స్ లో బీజేపీ గెలుస్తుందనే నమ్మకం మాకు ఉందని ధీమా వ్యక్తం చేశారు.ఉప ఎన్నికలో కాంగ్రెస్ పోటీ చేస్తోందా?మజ్లిస్ పోటీ చేస్తోందా? అని భాజపా ప్రశ్నించారు. కాంగ్రెస్ గుర్తుపై మజ్లిస్ అభ్యర్థి పోటీ చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గతంలో మజ్లిస్ నుంచి పోటీ చేశారన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత మజ్లిస్ అధినేతను ఆయన కలిశారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పాలనను జూబ్లీహిల్స్ ప్రజలు చూశారు. ఈ రెండు పార్టీలు నగరాన్ని అధ్వానంగా తయారు చేశాయి. విశ్వనగరం చేస్తామన్న భారత రాష్ట్ర సమితి.. విషాద నగరంగా మార్చింది. జూబ్లీహిల్స్ ప్రజలు భాజపాను ఆదరించాలి. నియోజకవర్గంలోని మేధావులు, సినీ ప్రముఖులు మా పార్టీకి ఓటు వేస్తారని ఆశిస్తున్నామని ఆయన తెలిపారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నోటిఫికేషన్ విడుదల

(మొదటి పేజీ తరువాయి)
షేక్‌పేట్ తాసీల్దార్ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారికి సమర్పించాలి. నామినేషన్లను ఫారం-2బిలో దాఖలు చేయాల్సి ఉంటుంది. అభ్యర్థి తప్పనిసరిగా ఫారం-26లో అఫిడవిట్‌ను సమర్పించాలి. అన్ని పత్రాలపై అభ్యర్థి సంతకం, నోటరీ సంతకం, నోటరీ సీల్‌తో నోటరైజ్ చేయాలి. అక్టోబర్ 19 ఆదివారం, అక్టోబర్ 20 దీపావళి తేదీల్లో పబ్లిక్ సెలవులు కారణంగా నామినేషన్లను స్వీకరించబడవు. ఇక ఈ ఉప ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థికి కనీసం 25 సంవత్సరాలు నిండి ఉండాలి. గుర్తింపు పొందిన పార్టీల అభ్యర్థులకు నియోజకవర్గానికి చెందిన ఒక్క ఓటరు ప్రపోజర్‌గా ఉండాలి. ఇతర అభ్యర్థులకు మాత్రం నియోజకవర్గానికి చెందిన పది మంది ఓటర్లు ప్రపోజర్లుగా ఉండాలి. అలాగే సెక్యూరిటీ డిపాజిట్ విషయానికి వస్తే జనరల్ కేటగిరీకి రూ.10,000, ఎస్సీ/ఎస్టీ కేటగిరీకి కుల ధృవీకరణ పత్రంతో పాటు రూ.5,000 నగదు చెల్లించాలి.

# కాంగ్రెస్ అధికార దుర్వినియోగం

## జూబ్లీహిల్స్ 20 వేల దొంగ ఓట్ల నమోదు

## : ఎన్నికల సంఘానికి కేటీఆర్ ఫిర్యాదు

హైదరాబాద్ **అక్టోబర్13ప్రజావినికిడి**
జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. దొంగ ఓట్ల నమోదు, కాంగ్రెస్ అధికార దుర్వినియోగంపై పార్టీ సీనియర్ నేతలతో కలిసి సోమవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జాతీయస్థాయిలో ఆ పార్టీ నేత రాహుల్ గాంధీ ఓటు చోరీ ఉద్యమం చేస్తుంటే%ూ% ఇక్కడ మాత్రం చోరీ ఓట్లతో గెలవడానికి కాంగ్రెస్ ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఒకే ఇంట్లో 50 దొంగ ఓట్లను నమోదు చేసిన ఘటనపై ఆధారాలను ఎన్నికల సంఘానికి సమర్పించినట్టు తెలిపారు. మొత్తం నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ 20వేలకు పైగా దొంగ ఓట్లను నమోదు చేయించిందని ఆరోపించారు. ఒక్కొ వ్యక్తికి మూడు ఎన్నికల గుర్తింపు కార్డులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఇష్టా రాజ్యంగా నిధులు వెచ్చించి ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా ప్రజలకు తాయిలాలు అందిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర మంత్రులందరూ జూబ్లీహిల్స్‌కు మకాం మార్చి ప్రజలను ప్రలోభ పెడుతున్నారని విమర్శించారు. దొంగ ఓట్లతో పాటు అధికార దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరపాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# కరూర్ తొక్కిసలాట ఘటన

# సిబిఐ విచారణకు సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ, **అక్టోబర్13ప్రజావినికిడి** టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ ఇటీవల కరూర్‌లో నిర్వహించిన ప్రచార ర్యాలీ ఘటనపై సుప్రీం కోర్టు సిబిఐ విచారణకు ఆదేశించింది. ఈ ఘటనలో కనీసం 41మంది దుర్మరణం చెందారు. తమిళనాట ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ ఘటనపై సీబీఐ దర్యాప్తునకు సుప్రీంకోర్టు ఆదేశించింది. సీబీఐ దర్యాప్తునకు మద్రాసు హైకోర్టు నిరాకరించడంతో పిటిషనర్లు సుప్రీంను ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. దర్యాప్తుపై పర్యవేక్షణకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అజయ్ రస్తోగి నేతృత్వంలో ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటుచేసినట్లు తెలిపింది. కరూర్ తొక్కిసలాట నేపథ్యంలో పౌరుల ప్రాథమిక హక్కులపై జస్టిస్ జె.కె.మహేశ్వరి, ఎన్.వి.అంజరియాల తో కూడిన ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఘటన దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొంది. దీనిపై అన్ని పార్టీలు వ్యక్తంచేస్తున్న అనుమానాలు తొలగాలంటే సమగ్ర దర్యాప్తు అవసరమని.. అందువల్లే ఈ కేసును సీబీఐకి బదిలీ చేస్తున్నట్లు వెల్లడించింది. ప్రతినెలా కేసు పురోగతిని కోర్టుకు సమర్పించాలని సీబీఐని ఆదేశించింది. టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ కరూర్‌లో నిర్వహించిన ప్రచార ర్యాలీలో 41 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. కరూర్ తొక్కిసలాట ఘటనపై సిట్ దర్యాప్తునకు మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వును విజయ్ ఇప్పటికే అత్యున్నత న్యాయస్థానంలో సవాల్ చేశారు. సీనియర్ ఐపీఎస్ అధికారి అస్రాగార్గ్ ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటైంది. పోలీసుల దర్యాప్తు, అధికారుల పాత్రపై తాము ఇదివరకే ప్రశ్నలు లేవనెత్తినప్పటికీ.. రాష్ట్ర పోలీసు అధికారులతోనే మద్రాస్ హైకోర్టు సిట్‌ను ఏర్పాటుచేసిందని టీవీకే తన పిటిషన్‌లో పేర్కొంది.

# హాస్టళ్లకు రూ.60 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)
హాస్టళ్లలో విద్యార్థులకు అందించే దుస్తులు, పుస్తకాలు వారికి చేరుతున్నాయో లేదో ధ్రువీకరించాలని తెలిపారు. మౌలిక వసతులకు సంబంధించి ప్రతీ హాస్టల్‌లో పరిస్థితులపై పూర్తిస్థాయి డేటాను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్డేట్ చేసేలా చర్యలు తీసుకోవాలని.. ఇందుకు అవసరమైన టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచనలు చేశారు సీఎం. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించేందుకు ప్రత్యేక విధానం అనుసరించాలన్నారు. ఇందుకు సంబంధించి ఏరియలవారీగా హాస్టళ్లను సమీపంలో ఉన్న మెడికల్ కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌తో లింక్ చేయాలని ఆదేశించారు. తరచూ హాస్టళ్లను సందర్శించి హెల్త్ చెకప్స్ చేసేలా చూడాలన్నారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లకు సంబంధించి.. ప్రతీ నెలా గ్రీన్ ఛానల్‌లో నిధులు అందించేందుకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పూర్తి డేటాతో సంక్షేమ హాస్టళ్ల వ్యవస్థలో జవాబుదారీతనం కనిపించాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతను సాంకేతిక పరిజ్ఞానంతో తనిఖీ చేయాలన్నారు. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి హాస్టల్‌లో మౌలిక సదుపాయాలపై పూర్తి స్థాయి డేటాను సాంకేతిక పరిజ్ఞానంతో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించేందుకు ప్రత్యేక విధానం అనుసరించాలని, హాస్టళ్లను సమీపంలోని వైద్య కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు అనుసంధానం చేయాలని సీఎం సూచించారు. అధికారులు తరచూ హాస్టళ్లను సందర్శించి ఆరోగ్య తనిఖీలు చేయాలని దిశానిర్దేశర చేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
మంగళవారం14 అక్టోబర్ 2025

## సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి సమక్షంలో

# బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు..





**ప్రజావినికిడి,(హైదరాబాద్):అక్టోబర్ 13,** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలో భారీ ఎత్తున చేరికలు చోటుచేసుకున్నాయి. నార్సింగ్ మున్సిపాలిటీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి,సీనియర్ నాయకుడు ముక్తార్ ఆధ్వర్యంలో ఎంఐఎం పార్టీకి చెందిన పలువురునాయకులు, కార్యకర్తలు సోమవారం రోజు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ చేరికలు మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి అదేవిధంగా రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇన్‌ఛార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సమక్షంలో జరిగాయి.చేరిన నాయకులు, కార్యకర్తలకు ఇద్దరు నేతలు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సబితా ఇంద్రారెడ్డి,కార్తీక్ రెడ్డి "కష్టపడే కార్యకర్తలకు పార్టీలో సముచిత గౌరవం, బాధ్యతలు కల్పిస్తాం. ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాం. బీఆర్ఎస్ పార్టీ బలోపేతం చేయడం, రాబోయే ఎన్నికల్లో విజయాన్ని సాధించడం మన అందరి ప్రధాన లక్ష్యం అని తెలిపారు.తాజా చేరికలతో రాజేంద్రనగర్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీకి మరింత బలపడిన వాతావరణం నెలకొంది.పల్లెలు, పట్టణాలన్నీ బీఆర్ఎస్ వైపు మొగ్గుచూపుతున్నాయని స్థానిక నాయకులు తెలిపారు.ఈకార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత కు మద్దతుగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాజీ,మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**ప్రజావినికిడి(జూబ్లీహిల్స్):** జూబ్లీహిల్స్ ఎలక్షన్ లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత కు మద్దతుగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,మాజీ శాసనసభ్యులు దయాకర్ రావు,తో కలిసి వెంగళరావు డివిజన్ మధుర నగర్ కాలనీలో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాతో పాటు ఎల్బీనగర్ యూత్ ప్రెసిడెంట్ రవి ముదిరాజ్, చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు జలంధర్, సాయి,తదితరులు పాల్గొన్నారు.

## మధుసూదనాచారి జన్మదిన సందర్భంగా ఓల్డేజ్ హెూం నందు వృద్ధులకు రైస్ బ్యాగ్ ఫ్రూట్స్ బెడ్స్,దుప్పట్లు అందజేసిన కుమారుడు శివ ప్రకాష్



**ప్రజావినికిడి,(వనస్థలిపురం)** మధుసూధనాచారి మాజీ స్పీకర్, తెలంగాణ స్టేట్ అసెంబ్లీ) జన్మదిన వేడుకలు సోమవారం రోజు ఫ్రీ ఓల్డ్ ఏజ్ హెూమ్,వనస్థలిపురం నందు వృద్ధుల సమక్షంలో,వారి కుమారుడు శివ ప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగినవి.ఈ సందర్భముగా వారు ఓల్డ్ ఏజ్ హెూమ్ నందలి వృద్ధులకు,రైస్ బాగ్స్,ఫ్రూట్స్,బ్రెడ్స్ %ం% దుప్పట్లు అందజేసినారు.ఫ్రీ ఓల్డ్ ఏజ్ హెూమ్ మైంటెనెన్సు కొరకు తమ వొంతు సహాయ సహకారములు అందించగలనని, ఆశ్రమము నిర్వాహకులు పెద్ది శంకర్ కేజ్ తెలియజేసినారు.ం

## స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నీ కలిసిన పాలమాకుల గ్రామవాసులు.

### గ్రామంలోని సమస్యలపై ఎమ్మెల్యేతో చర్చించిన గ్రామస్తులు,మాజీ జెడ్పిటిసి నీరటి తన్వీ రాజు ముదిరాజ్

### సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే..





**ప్రజావినికిడి,(రాజేంద్రనగర్):** శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామం లోని కళబాయి బస్తి వాసులు ఈరోజు ఉదయం మాజీ జెడ్పిటిసి నీరటి తన్వీ రాజు ముదిరాజ్ తో కలిసి రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత ప్రజల మనిషి ఎమ్మెల్యే టీ.ప్రకాష్ గౌడ్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల నుంచి కాలనీలో డ్రైనేజీ మురుగునీరు సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేని కోరడంతో అందుకు ఎమ్మెల్యే స్పందించి వెంటనే దానికి సంబంధించి నిధులు మంజూరు చేసి పని పూర్తి చేస్తానని మాట ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు గుడాల ఇందిరా కృష్ణయ్య గౌడ్,కొడావత్ సరితా రవీందర్ నాయక్,పార్టీ మండల ఉపాధ్యక్షులు కోటేశ్వర్ గౌడ్,పార్టీ గ్రామ అధ్యక్షులు మనోజ్ కుమార్,ఉత్తమ్ ఆ కాలనీ వాసులు వెంకన్న పంతులు,బోయ చెన్నయ్య,సారా బాలరాజు,చెవుల సురేష్,కావలి మల్లేష్,నీళ్ళ శ్రీనివాస్,బోయ రామచంద్రయ్య, మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## అక్రమ కట్టడాలను తొలగించి రోడ్డు విస్తరణ చేపట్టాలి..

### మున్సిపల్ కమిషనర్ కు మొర్ర కార్తీక్ రెడ్డితో స్థానికులు కలిసి వినతిపత్రం అందజేత..



**ప్రజావినికిడి,(కొత్తూరు):** మున్సిపాలిటిలోని పాత జాతీయ రహదారి నుంచి మున్సిపల్ కార్యాలయం (పాత గ్రామ పంచాయతీ కార్యాలయం) వైపు వెళ్లే రోడ్డులో ప్రభుత్వ పాఠశాల భవనం ప్రహరీకి ఆనుకుని అక్రమంగా నిర్మించిన భవనం,డబ్బాలను తొలగించి రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని సోమవారం స్థానికులు మున్సిపల్ కమిషనర్ బాలాజీకి వినతి పత్రాన్ని అందజేశారు.పాత మున్సిపల్ కార్యాలయానికి వెళ్లే రోడ్డు అసలే ఇరుకుగా ఉండి దానికి తోడు కూరగాయలు,చిరు వ్యాపారాలు రోడ్లపై విక్రయాలు కొనసాగిస్తుండడంతో వాహనాలు వచ్చిపోయేందుకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని వివరించారు.దీంతో రోడ్డు పక్కన డబ్బాలు, ఇతర భవనాలను తొలగించి విశాలమైన రోడ్డు నిర్మాణం చేపడితే వాహనదారులకు ట్రాఫిక్ సమస్య తీరుతుందని వారు పేర్కొన్నారు.పాఠశాల గోడకు ఉన్న స్థలంలో చిరు కూరగాయల వ్యాపారాలు నుంచి కొందరు రోజు వారీగా అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని వారు ఆరోపించారు.ఈ కార్యక్రమంలో బండి శ్రావణ్,కుమార్,మేకల నరసింహ యాదవ్,మాసుల సురేందర్,రాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శంకరన్న క్రికెట్ టోర్నమెంట్ కప్ అందజేత..

### విజేత జట్టుకు రూ. 1లక్ష రూపాయల నగదు అందజేత.. - రన్నరప్ జట్టుకు రూ.50వేల నగదు పురస్కారం..







**ప్రజావినికిడి,(షాద్ నగర్):**నియోజకవర్గంలో క్రీడాకారులు పార్టీలు,కులమతాలు, ఇతర వర్గాలు అనే ధ్యాస లేకుండా కేవలం ఒక జట్టు సభ్యులమే అని భావించి స్వేచ్ఛగా క్రీడలు ఆడుకోవాలని దీనికి క్రీడాకారులకు తన వంతు అన్ని సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. విజయదశమి వారోత్సవాలను పురస్కరించుకొని "ఎమ్మెల్యే శంకరన్న క్రికెట్ టోర్నమెంట్" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గెలుపొందిన విజేతలకు పెద్ద ఎత్తున నగదు పురస్కారంతోపాటు ట్రోఫీలను అందజేశారు.ముఖ్యంగా టోర్నమెంట్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రత్యేకంగా నగదు బహుమతితో పాటు మెడల్స్ అందజేశారు.సోమవారం షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు.ఈ సందర్భంగా ఫరూక్ నగర్ ప్రాంతానికి చెందిన అడ్డ క్రికెట్ జట్టు టోర్నమెంట్ విజేతగా నిలవడంతో వారి జట్టు సభ్యులకు మెడల్స్ తో పాటు క్రికెట్ భారీ ట్రోఫీని అదేవిధంగా ఒక లక్ష రూపాయలు నగదును అందజేశారు.అదేవిధంగా రన్నర్ ఆఫ్ టీంకు 50 వేల నగదు ట్రోఫీని మెడల్స్ ను క్రీడాకారులకు స్వయంగా అందజేశారు.స్పెక్ట్రా వెంచర్ అధినేత జగన్మోహన్ రెడ్డి సమర్పించిన ఈ క్రీడలకు ఆయన పేరిట ట్రోఫీలను నగదును అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ,

తన దృష్టిలో క్రీడలు ఎంతో గొప్ప వని అన్నారు. 64 కళలలో క్రీడలు కూడా ఒకటని అన్నారు.గ్రామీణ స్థాయి నుండి తమ ప్రతిభను కనబరిచితే జాతీయస్థాయిలో వచ్చేందుకు పూర్తి సహకారం ఇక్కడ లభిస్తుందని అన్నారు. మూడు కోట్ల రూపాయలతో క్రీడలకు వనరులను నిర్మిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో క్రీడలకు పెద్దపీట వేస్తున్నామని ప్రపంచస్థాయిలో క్రీడలకు గుర్తింపు తెచ్చే విధంగా స్పోర్ట్స్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులకే గుర్తింపు ఉంటుందని పైరవీలు చేసుకునే క్రీడాకారులకు గుర్తింపు ఉండదని అన్నారు.గత పాలకులు క్రీడలను విచ్చినం చేశారని విమర్శించారు.పార్టీలను విభజించి వర్గాలను విభేదించి క్రీడలు కొందరు స్వార్థంతో నిర్వహించాలని పేర్కొన్నారు. ఎన్నికల సీజన్లు వస్తే వాటిని అనుసరించి ఓట్ల కోసం గ్రామీణ క్రీడాకారులను చేరదీసి టోర్నమెంటులు పెట్టారని గుర్తు చేశారు. తనకు అలాంటివి నచ్చవని అన్నారు.నిస్వార్థంగా క్రీడలు నిర్వహించాలని కోట్ల స్వార్థం కోసం క్రీడలను వాడుకోవద్దని అన్నారు.తను ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం క్రీడలకు పెద్ద ఎత్తున సహకరిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు క్రీడాకారులను ప్రోత్సహించి వారికి మెడల్స్ అందజేశారు.

నాది నేషనల్ ఫ్రంట్ టీం.నేను కూడా క్రికెట్ టీంను ఏర్పాటు చేస్తా నేషనల్ ఫ్రంట్ నా టీం నామకరణం అంటూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కార్యక్రమంలో నవ్వులు పూయించారు.క్రీడలపై తనకు ఎంతో ఆసక్తి ఉందని ఈ మధ్యకాలంలో హైదరాబాద్ క్రీడాకారుడు తిలక్ వర్మ పాకిస్తాన్ పై ఆడిన తీరు చూసి ఆశ్చర్యం చెందానని అన్నారు.ఇండియా పాకిస్తాన్ మ్యాచ్ చూస్తూ పడుకున్నాను అని,ఒక్కసారిగా అతడు బ్యాటింగ్ చూసి లేచి కూర్చున్నానని ఆట అలా ఆడాలంటూ అభినందించారు. ఫరూక్ నగర్ టీం సభ్యులను చూస్తుంటే తనకు ముచ్చట వేస్తుందని తాను కూడా ఒక టీం తయారుచేసుకొని మీతో క్రికెట్ ఆడతనని ఎమ్మెల్యే శంకర్ వారికి మాట ఇచ్చారు.తన టీంలో మీడియా మిత్రులు కూడా ఉంటారంటూ సభలో నవ్వులు పూజించారు.ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి,చెంది తిరుపతిరెడ్డి, రఘునాయక్,అగ్గనూర్ బస్వం,పురుషోత్తం రెడ్డి,రవికుమార్, ఖాజ,లింగారెడ్డిగూడెం అశోక్,కృష్ణ, టోర్నమెంట్నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ వివాదాల్లో పోలీసులు తల దూర్చవద్దు..

### గీత దాటితే వేటు తప్పదు:డీజీపీ శివధర్ రెడ్డి..




**ప్రజావినికిడి,(హైదరాబాద్):** సివిల్ వివాదాల్లో పోలీసులు తలదూర్చవద్దని, సివిల్ వివాదా లను పరిష్కరించిన పోలీసు స్టేషన్లు,సంబంధిత అధికా రులపై తక్షణమే వేటు పడుతుందని డీజీపీ శివధర్ రెడ్డి హెచ్చరించారు.హెూం గార్డు నుంచి ఐపీఎస్ అధికారి వరకూ ఎవరూ సివిల్ వివాదాల్లో తల దూర్చవద్దని కోరుతూ, రాష్ట్ర పోలీసులనుద్దేశించి రాసిన అంతర్గత లేఖలో శివధర్ రెడ్డి పేర్కొన్నారు.సివిల్ వివాదాలు సివిల్ కోర్టుల పరిధిలోకి వస్తాయన్న సంగతి ప్రతి పోలీసుకూ తెలుసునని,అయినా వాటిపై దృష్టి సారించే అధికారు లపై కఠిన చర్యలు తప్పవని తేల్చి చెప్పారు. పోలీసు యూనిఫామ్, అవినీతి కలిసి ఉండకూడదన్న డీజీపీ..అవినీతి, అక్రమాలపై కేసులు నమోదు చేసి న్యాయస్థానం ముందు నిలబెట్టాల్సిన పోలీసులే అవినీతికి పాల్పడితే ప్రజల్లో నమ్మకం పోతుందని చెప్పారు.

# ఆర్టీఐ రక్షక్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాపోలు లింగస్వామి నియామకం

## సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పిస్తామని వ్యాఖ్య



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):అక్టోబర్ 13,**
ఆర్టీఐ (సమాచార హక్కు)చట్టంపై అవగాహన పెంచేందుకు పని చేస్తున్న 'ఆర్టీఐ రక్షక్' సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాపోలు లింగస్వామిని నియమించినట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్టీఐ సతీష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగస్వామి చట్టంపై మంచి అవగాహన కలిగిన వ్యక్తి. రాష్ట్రవ్యాప్తంగా కమిటీల ఏర్పాటు, సభ్యుల సమన్వయ బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తారని విశ్వాసం ఉందని తెలిపారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రాపోలు లింగస్వామి విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ, 2005లో అమలులోకి వచ్చిన ఆర్టీఐ చట్టం, పారదర్శక పాలనకు పునాది.అయితే చాలచోట్ల అధికారులు ఈ చట్టాన్ని పక్కాగా అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. సమాచారాన్ని ఇవ్వడంలో ఆలస్యం, తప్పుడు కారణాలతో తిరస్కరణలు వస్తున్నాయి.ఇది ప్రజలలో నిస్పృహ కలిగిస్తోందన్నారు.ప్రజలందరికీ ఆర్టిఐ చట్టంపై సరైన అవగాహన కలిగేలా సంస్థ తరపున కార్యకర్తలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేపడతాం. ప్రజలు తమ హక్కులపై ప్రశ్నించాలి. అధికార వ్యవస్థపై భయపడకుండా సమాచారం అడిగే స్థితికి రావాలని కోరారు.అలాగే నా నియామకానికి సహకరించిన ఆర్టీఐ రక్షక్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్టీఐ సతీష్,ఆర్టీఐ రక్షక్ సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలియచేశారు.

# మధుయాష్కీని పరామర్శించిన మీనాక్షి నటరాజన్..

## ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్న మీనాక్షి..



**ప్రజావినికిడి,(హైదరాబాద్):** ఏఐసీసీ తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ సోమవారం రోజు బంజారాహిల్స్ లోని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్,మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ నివాసానికి వచ్చారు.ఇటీవల సెక్రెటరియేట్ లో స్వల్ప అస్వస్థతకు గురైన మధుయాష్కీని పరామర్శించిన వారు.. ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తాజా రాజకీయ పరిణామాలపై వారు చర్చించారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనపై కోర్టు తీర్పు, ప్రభుత్వ పరంగా చేపడుతున్న చర్యలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

# ముసరాంబాగ్ బ్రిడ్జిని పరిశీలించిన కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్..



**ప్రజావినికిడి,(అంబర్ పేట్):** ముసరాంబాగ్ బ్రిడ్జిని అంబర్ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక బస్తి ప్రజలు,బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ముసరాం బాగ్ బ్రిడ్జిని పరిశీలించి బ్రిడ్జిపై నుంచి వాహనాలను అనుమతించకపోవడంతో అంబర్ పెట్ నుండి దిల్ సుక్ నగర్,మలక్ పేట్ వెళ్లే పాఠశాల విద్యార్థులకు, హాస్పిటల్స్ వెళ్లేవారికి,ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, త్వరితగతిన దెబ్బతిన్న బ్రిడ్జి మరమ్మతులను పూర్తిచేసి, సాధ్యాసాధ్యాలను పరిశీలించి ద్విచక్ర వాహనాలు వెళ్లే విధంగా సంబంధిత అధికారులు చొరవ చూపాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. నూతనంగా నిర్మిస్తున్న ముసరాంబాగ్ బ్రిడ్జి పనులను ప్రభుత్వం త్వరితగతిన పూర్తి చేసి వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆకాష్ నగర్ లో విద్యుత్ తీగలపై, జన నివాసాలపై ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగింప చేయాలని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా వెంటనే సంబంధిత సిబ్బందిని పిలిపించి చెట్ల కొమ్మలను తొలగింప చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అంబర్ పెట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జాఫర్, వంజరి ప్రకాష్, షానూర్,పాక నర్సింగ్, మహమ్మద్ రఫీక్, యూసుఫ్ బాబా, జమీల్,అజార్, లక్ష్మక్క,సంతోష్ చారి, వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# వీధి బాలుర గృహంలో దారుణం

## చిన్నిపిల్లలపై పర్యవేక్షకుడి లైంగికదాడి

## పోలీసుల అదుపులో నేరస్థుడు

హైదరాబాద్,**అక్టోబర్13ప్రజావినికిడి** సైదాబాద్ జైల్ గార్డెన్‌లోని ప్రభుత్వ వీధి బాలుర గృహంలో ఆరుగురు బాలురపై పర్యవేక్షకుడు రెహమాన్ లైంగిక దాడి చేశాడు. బాధితుల్లోని ఓ బాలుడి తల్లి సైదాబాద్ పోలీసులను ఆశ్రయించగా ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దసరా పండగకి ఇంటికి వచ్చి తిరిగి జువెనైల్ హోంకు వెళ్లనని ఓ చిన్నారి తల్లి వద్ద భోరున విలపించాడు. ఆరా తీయడంతో.. విషయం తెలిసింది. జువెనైల్ హోంలో సంరక్షకుడే అభంశుభం తెలియని బాలురపై అసహజరీతిలో తరచూ లైంగికదాడికి పాల్పడ్డాడు. మొదట బాధితుడు ఒక్కడే అనుకున్నారు.. పోలీసులు కూపీ లాగితే మరో అయిదుగురిపైనా లైంగిక దాడి చేసినట్లు తెలిసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు వైద్యుల పరీక్షల్లో బాలుడిపై లైంగిక దాడి జరిగినట్లు నిర్ధరణ అయింది. మిగిలిన ఐదుగురు మైనర్లకు కూడా పోలీసులు వైద్య పరీక్షలు చేయించనున్నారు. ప్రస్తుతం నిందితుడు రెహమాన్ పోలీసుల అదుపులో ఉన్నట్టు సమాచారం.

# మన్సూరాబాద్ వెళ్లే దారిలో వ్యర్థ పదార్థాలు చెత్త వేస్తున్న ప్రజానీకం..

## ఇకనుంచి వేయకూడదని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆదేశం..





**ప్రజావినికిడి ,(ఎల్బీనగర్):**
మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని డంపింగ్ యార్డు పోయే రహదారిపై అటు,ఇటు ప్రతిరోజు గుర్తు తెలియని వ్యక్తులు వ్యర్థ పదార్థాలు,చెత్త చెదరాలు వేస్తున్నారు అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి సమాచారం ఇవ్వగా వారు స్థానిక జీ.హెచ్.ఎం.సీ.అధికారులకు సమాచారం ఇవ్వగా వారు కొంతమేర రోడ్డు ప్రక్కన ఉన్న వ్యర్థాలను తొలగించడం జరిగింది.దానిలో భాగంగా సోమవారం రోజు సుధీర్ రెడ్డి స్థానిక నాయకులచే కలిసి అట్టి ప్రదేశం నందు పర్యటించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ,ఇట్టి డంపింగ్ యార్డు చుట్టుపక్కల ఇండ్లు లేవు కాబట్టి ఓటు హక్కు లేని కారణంగా ఇట్టి రొడ్డును ఎవరు పట్టించుకోవడం లేదని అన్నారు.గతంలో సుధీర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి చొరవతో ఇక్కడ ఉదయం సాయంత్రం పూట వాకింగ్ చేయడం జరిగేది అని అన్నారు.ప్రస్తుతం ముక్కు మూసుకొని నడిచే పరిస్థితి ఉందని అన్నారు.సుధీర్ రెడ్డి వస్తున్నారు అని అధికారులు తూతుమంత్రంగా కొన్ని వ్యర్థాలను తీయడం జరిగింది అని అన్నారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ,గతంలో ఇట్టి రోడ్డు ప్రక్కన హరితహారం కార్యక్రమంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా చెట్లు నాటడం జరిగింది అని గుర్తు చేశారు.అలాగే ప్రతిరోజూ వేలాదిమంది వాకింగ్ చేయడం జరిగేది అని గుర్తు చేశారు.ఇప్పుడు రోడ్డు ప్రక్కన వ్యర్థ పదార్థాలు వేసి ప్రజలను తీవ్ర ఇబ్బందుల గురి చేస్తున్నారని అన్నారు.అలాగే ఇక్కడ రాత్రి పూట వ్యర్థ రసాయనాలు పోస్తున్న నేపథ్యంలో ఇక్కడ సీ.సీ.కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు.ఇప్పుడు అట్టి సీ.సీ.కెమెరాలు కూడా దొంగతనం చేయడం జరిగింది అన్నారు.అనంతరం అక్కడ నుంచి సుధీర్ రెడ్డి స్థానిక జీ.హెచ్.ఎం.సీ.అధికారులకు ఫోన్ చేసి ఇక్కడ ఎవరు వ్యర్థ పదార్థాలు వేయకుండా చూడాలని ఆదేశించారు. ప్రతినిత్యం పరిశీలించాలని అన్నారు.ఇక్కడ వ్యర్థాలు పోసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,జగదీష్ యాదవ్,జక్కిడి రఘువీర్ రెడ్డి,యాదగిరి నేత పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలకు రేవంత్ మంగళం

**వారికి చెక్ పెట్టాలంటే బిఆర్ఎస్ గెలవాలి**

**కారు-బుల్డోజర్ ఫైట్‌లో మనదే గెలుపు**

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్**



హైదరాబాద్ **అక్టోబర్13ప్రజావినికిడి** బుల్డోజర్ పాలనను అడ్డుకోవడానికి కారుకు ఓటేయాలని కెటిఆర్ ఆన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాజకీయంగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలనే ఆకాంక్ష ప్రజల్లో ఉందని కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్‌లో మన గెలుపు ఖాయం, మెజార్టీ తెచ్చుకోవడమే మన చేతుల్లో ఉందని తాజాగా జరిగిన సభలో ఆయన వ్యాఖ్యానించారు. ఈ నెల రోజులు ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ చేసిన మోసం ప్రజలకు చెప్పాలని.. కారు, బుల్డోజర్ మధ్య యుద్ధం జరుగుతుందని, రాష్ట్రం అంతా జూబ్లీహిల్స్ వైపు చూస్తోందని ఆయన అన్నారు. అలాగే అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ ఇస్తామని రేవంత్ రెడ్డి ఒక కాగితం ఇచ్చాడు. కానీ, కోర్టు కేసులో ఉన్న అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ రావడం అసాధ్యం అన్న విషయం రేవంత్‌కే తెలుసునని ఎద్దేవా చేశారు. ఇది కేవలం ఓట్ల కోసమే చేస్తున్న రాజకీయ నాటకమని, గెలవలేక పక్క దారులు పడుతున్నారని ఆయంబ విమర్శలు గుప్పించారు. ఒక్క ఇంట్లోనే 40 దొంగ ఓట్లు రాయించుకున్నారని విమర్శించారు. గత ఎమ్మెల్యే గోపీనాథ్ మరణంపై ఆయన సంతాపం వ్యక్తం చేస్తూ.. ఆ కుటుంబం అనాధ కాదు. ఆ కుటుంబానికి మేమందరం అండగా ఉన్నాం. ఈరోజు బీఆర్ఎస్ కుటుంబ సభ్యులందరం జూబ్లీహిల్స్‌లో వారికి బలం ఇవ్వడానికి వచ్చాం అని అన్నారు. ఇక జూబ్లీహిల్స్‌లో పోరు మొదలైందని.. ప్రజలు మన దిక్కు ఉన్నారని, నిజం మన దిక్కు ఉంది, ధర్మం మన దిక్కు ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ మోసం చేసినందుకు ప్రజలు స్వయంగా సమాధానం చెబుతారని.. మోసపోయిన ప్రజలు, ముఖ్యంగా మహిళలు, ఈసారి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పే సమయం వచ్చిందని పేర్కొన్నారు. ఈ నెల రోజులు ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి నిజం చెప్పాలని.. జూబ్లీహిల్స్‌లో గులాబీ జెండా ఎగరడం మనందరి లక్ష్యం కావాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పెద్దలు ముసలమ్మలకు, ముసలయ్యలకు నెలకు రూ.4000 ఇస్తామని చెప్పారు. ఇప్పుడు 24 నెలలు గడిచాయి.. ఒక్క పైసా ఇచ్చారా? బాకీ మొత్తం రూ.48,000 అయ్యింది. అలాగే 18 ఏళ్లు నిండిన ఆడబిడ్డలకు నెలకు రూ.2,500 ఇస్తామని చెప్పిన హామీ కూడా నెరవేర్చలేదు. నిరుద్యోగ భృతి, మహాలక్ష్మి పథకం అన్నీ మాటలకే పరిమితం అయ్యాయని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బాకీల లెక్కను ప్రజల ఇంటింటికీ తీసుకెళ్లాలి. ప్రతి ముసలమ్మకు రూ.48,000, ప్రతి మహిళకు రూ.50,000 బాకీ ఉన్నదని బాకీ కార్డుతో చెప్పాలి. ఈ సారి కాంగ్రెస్ మోసానికి తగిన బుద్ధి చెప్పే సమయం వచ్చిందని కేటీఆర్ అన్నారు.



# న్యాయ వ్యవహారాల్లోనూ సాంకేతికత

## అందిపుచ్చుకుని ముందుకు సాగాలి -లాఫెస్ట్ కార్యాక్రమం ప్రారంభించిన మంత్రి వివేక్



హైదరాబాద్,**అక్టోబర్13ప్రజావినికిడి** :న్యాయరంగంలో సాంకేతికత విపరీతంగా పెరిగిందని.. ఇప్పుడు టెక్నాలజీ వాడి న్యాయపరమైన పత్రాలు రాయొచ్చు, అనాలిసిస్ చేయొచ్చని మంత్రి వివేక్ అన్నారు. టెక్నాలజీ తో పాటు హ్యూమానిటీ ఉండాలని.. ఎందుకంటే హ్యూమానిటీ లేకపోతే దీర్ఘకాలం ఏ రంగంలో నిలబడలేమని అన్నారు. బాగ్ లింగంపల్లిలోని అంబేద్కర్ లా కాలేజీలో విద్వత 2025 లా ఫెస్ట్ కి ముఖ్య అతిధిగా మంత్రి వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. అక్టోబర్ 13 నుంచి 16వ తేదీ వరకు జరగనున్న లా ఫెస్టివల్‌ను మంత్రి వివేక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 1990లలో ఉన్న పరిస్థితులు ఇప్పుడు 2020లలో పూర్తిగా మారిపోయాయని... న్యాయరంగంలో కూడా న్యాయమూర్తుల దృక్పథం, న్యాయవాదుల వైఖరి మారుతోందని అన్నారు. మనం కూడా వాటికి అనుగుణంగా మారాలని అన్నారు. నేను స్వయంగా ఒక ఇండస్ట్రియలిస్ట్ ని.. 5 లక్షల పెట్టుబడితో ప్రారంభించి, 2 వేల కోట్ల వ్యాపారం వరకు తీసుకువచ్చానని అన్నారు. ఇది సాధ్యమైంది కేవలం కష్టపడి, నిజాయితీగా పనిచేయడం వల్లే అని అన్నారు మంత్రి వివేక్. నేను మెడిసిన్ డాక్టర్, ఇండస్ట్రీ గురించి ఏమీ తెలియదు.. అయినా కానీ కామన్ సెన్స్, కష్టపడి పనిచేయాలనే ఆసక్తి వల్లే సాధించ గలిగానని అన్నారు.. ఏ రంగంలోనైనా విజయం కావాలంటే కష్టపడాలని, నిజాయితీగా ఉండాలని, మనుషుల సమస్యలు అర్థం చేసుకోవాలని అన్నారు. అంబేద్కర్ కళాశాల ఈ సారి దేశవ్యాప్తంగా విద్యార్థులను ఆహ్వానిస్తూ ఇలాంటి ఉత్సవం నిర్వహించడం గొప్ప విషయమని... కాకా కేవలం 10వ తరగతి చదివినవారు అయినా, పేదలకు విద్య అందించాలి, అవకాశాలు కల్పించాలి అన్న దృక్పథంతో ఉన్నారని అన్నారు. ఆ దృష్టిని ముందుకు తీసుకెళ్లడం మన బాధ్యత అని అన్నారు మంత్రి వివేక్.ఈ కళాశాల 80 శాతం మార్కులు సాధించిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వడం ఒక గొప్ప ఆలోచన అని... ఇది పోటీని, కృషిని పెంచుతుందని అన్నారు మంత్రి వివేక్. మా కుటుంబం కార్మిక ఉద్యమం నేపథ్యంతో ఉందని... నేను కార్మిక శాఖ మంత్రిగా కొత్త చట్టాలపై పనిచేశానని... ముఖ్యంగా గిగ్ వర్కర్లకు చట్టబద్ధమైన రక్షణ ఉండేలా ఒక చట్టం రాబోతోందని అన్నారు. అలాగే పదేళ్లుగా పెరగని కనీస వేతనాల వ్యవస్థను సరిచేయడం కూడా జరుగుతోందని అన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# యోగా తో మానసిక ప్రశాంతత సాధ్యం

## ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ బోడ డిన్న అనయ్





**అక్టోబర్13ప్రజావినికిడి**
మెడిటేషన్ (యోగా) తో మానసిక ప్రశాంతత సాధ్యం, బ్రహ్మ బాబా ఆరాధనలో ఆత్మానందం కలుగుతుందనీ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ బోడ డిన్న అనయ్ అన్నారు. ఆదివారం రాజస్తాన్ మౌంట్ అబూ లో ప్రజాపిత బ్రహ్మ కుమారి ఈశ్వరీయా విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారిని శాలువాలతో సత్కరించి, టోలిలను అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రజాపిత బ్రహ్మ కుమారి ఈశ్వరీయా విశ్వవిద్యాలయం వారు విశ్వశాంతి కోసం ప్రపంచ వ్యాప్తంగా సుమారు 194 దేశాలలో వారి సెంటర్లను ఏర్పాటు చేసి, మెడిటేషన్ ద్వారా ఆత్మ, పరమాత్మలపై పరిజ్ఞానాన్ని సాధించి, రాజయోగం పొందే విధానాన్ని ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. వీరు తెలిపిన బోధనల వలన ప్రజలలో సత్ప్రవర్తన పెరిగి, చెడు మార్గాలను (కామ, క్రోధాలను) వదిలి ప్రజలు శాంతిజీవనం సాగిస్తారని అన్నారు. ఈ గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమంలో ప్రపంచ దేశాల ప్రజలు పాల్గొని, బ్రహ్మకుమారి ఈశ్వరీయా విశ్వవిద్యాలయం వారు తెలిపే అమూల్యమైన విశ్వశాంతి సందేశాలను తమ తమ దేశాలలో, రాష్ట్రాలలో విస్తరింపచేసి, శాంతిని స్థాపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి సుజాత, బ్రహ్మకుమారి చంద్రకళ, బ్రహ్మకుమారి రమేష్, భాస్కర్, శివ, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.





# రాబోయే టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులను సిద్దం చేసేలా ఏటిసి ఏర్పాటు

### ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో 4 ఏ.టి.సి. సెంటర్లు ఏర్పాటు

### ఖమ్మం అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల





**ఖమ్మం అక్టోబర్13ప్రజావినికిడి**
రాబోయే టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులను సిద్దం చేసేలా ఏ.టి.సి. ని ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు, సోమవారం ఖమ్మం నగరంలోని ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు దక్కాలంటే రొటీన్ గా ఉన్న ఐటిఐ కోర్సులు కాకుండా ప్రస్తుత పరిశ్రమల అవసరాల ప్రకారం నైపుణ్య కోర్సులను డిజైన్ చేయించి ఆధునిక సాంకేతిక కేంద్రాల ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు. రాబోయే 5 నుంచి 10 సంవత్సరాల వరకు ప్రపంచీకరణలో జరిగే మార్పులకు అనుగుణంగా ఏటీసీ కోర్సులు డిజైన్ చేయడం జరిగిందని అన్నారు. ప్రపంచంలో మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా మన యువతను సిద్ధం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు. నిరుద్యోగ యువతకు మంచి నైపుణ్యాలు అందించాలని లక్ష్యంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో ఖమ్మం, మణుగూరు, భద్రాచలం, కొత్తగూడెం ప్రాంతాలలో 4 ఏ.టి.సి. లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఉన్న పరిశ్రమలకు అవసరమైన ఉపాధి ట్రైనింగ్ శిక్షణ విద్యార్థులకు అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఏటీసీ కేంద్రంలో ఉన్న కోర్సుల ద్వారా ప్రపంచంలో ఎటువంటి అవకాశాలు అందుబాటులో ఉంటాయో విద్యార్థులకు వివరించేలా డిస్ ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఇంజనీరింగ్ కోర్సుల కన్నా మెరుగైన నైపుణ్య కోర్సులు ఏటిసిలో అందుబాటులో ఉన్నాయని, వీటిని విద్యార్థులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను నేడు ప్రారంభం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని, భవిష్యత్తు పరిశ్రమల డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని ఏ.టి.సి. కోర్సులను ప్రభుత్వం డిజైన్ చేసిందని అన్నారు. రంగారెడ్డి జిల్లాలో ఫాక్స్ కాన్ ఇయిర్ పాడ్స్ ఉత్పత్తి పరిశ్రమ ఉందని, మన ఏ.టీ.సి. లో రోబోటిక్స్ పూర్తిచేసే విద్యార్థులకు అటువంటి పరిశ్రమలో మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ కూడా సేవారంగం ప్రాధాన్యత నుంచి ఉత్పత్తి రంగం వైపు ప్రయాణం కొనసాగిస్తుందని కలెక్టర్ తెలిపారు. ప్రపంచానికి ఉత్పత్తి కేంద్రంగా భారతదేశం ఆవిర్భవిస్తుందని, ఎప్పటికప్పుడు లభించే అవకాశాలను అందిపుచ్చుకునేలా మనం తయారు కావాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ దేశంలో స్కిల్ గ్యాప్ బాగా ఉందని, విద్యార్థులు చేసే కోర్సులకు, బయట పరిశ్రమల అవసరాలకు చాలా తేడాలు ఉన్నాయని గమనించిన ప్రభుత్వం ప్రైవేటు సంస్థలతో సమన్వయం చేసుకుంటూ ఏటీసీ సెంటర్ లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల ఉత్పత్తి మన రాష్ట్రంలో పెరుగుతుందని, ఈ రంగం వైపు యువత దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఏటిసి ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాస చారి, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కార్మిక శాఖ సహాయ కమీషనర్ కృష్ణవేణి, స్థానిక కార్పొరేటర్ సత్యనారాయణ, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాపనకు ముస్తాబయితున్న నవగ్రహ మండపం

## ప్రతిష్టాపన లో భాగంగా అన్నప్రసాధన వితరణకు ముందుకు వచ్చిన దాతలు





**గణపురం/అక్టోబర్13ప్రజావినికిడి**
గణపురం మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన కాకతీయుల నాటి శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. పూజ అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ కార్తీక మాసంలో నిర్వహించిన గణపతి శివలింగ సహిత నవగ్రహ అష్ట బలిపీఠాల ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా ఆలయంలో నవగ్రహ మండపాన్ని నిర్మించడం జరుగుతుంది ప్రతిష్టాపన మహోత్సవానికి అంగరంగ వైభవంగా ముస్తాబ్ చేయడం జరుగుతుంది అదేవిధంగాప్రతిష్టాపన మహోత్సవం రోజు అన్నప్రసాదానికి దాతలు తాళ్లపల్లి కిరణ్మై రాజన్న దంపతులు ముందుకు రావటం జరిగింది అదేవిధంగా ఈ ప్రతిష్టాపన మహోత్సవాన్ని గ్రామ పండగ లాగా జరుపుకుంటూ ప్రతి ఒక్కరూ తారతమ్యాలు లేకుండా ప్రతిష్టాపన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాం అని తెలిపారు.

# మధిర పట్టణంలో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ



**మధురు/అక్టోబర్13ప్రజావినికిడి**
మధిర పట్టణంలో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చేపట్టినట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఆకస్మికంగా వచ్చిన ఉరుములు ఈదురు గాలులతో కూడిన వర్షానికి మధిర పట్టణ వన్ టౌన్ లోని రామాలయం వద్ద కూలిపోయిన విద్యుత్ ట్రాన్స్ ఫారం, విరిగిపడిన విద్యుత్తు స్తంభం వలన శివాలయం నుండి మెయిన్ రోడ్డు వరకు ఉన్న ఏరియాలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో విద్యుత్ శాఖ సిబ్బంది ఖమ్మం సర్కిల్ ఎస్ ఈ ఇనుగుర్తి శ్రీనివాసాచారి, వైరా డీఈ బండి శ్రీనివాసరావు పర్యవేక్షణలో కొన్ని గంటల వ్యవధిలో అత్యవసర మరమ్మతులు చేపట్టి సరఫరా పునరుద్ధరించారు. అత్యవసర విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చర్యలలో మధిర సబ్ డివిజన్ ఏడిఈ ఎం. అనురాధ ,మధిర పట్టణ ఏఈ ఎస్. అనిల్ కుమార్ తో పట్టణ విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పాత్రికేయుడికి వ్యాక్ ఫౌండేషన్ చేయూత

### గుండె చికిత్స చేసుకున్న పాత్రికేయుడికి ఆర్థిక సహాయం అందజేసిన డాక్టర్ వన్నాల వెంకట రమణ



**వరంగల్ అక్టోబర్13ప్రజావినికిడి** ఇటీవల గుండె చికిత్స చేయించుకున్న పాత్రికేయుడికి వ్యాక్ ఫౌండేషన్ ద్వారా వ్యాక్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ ఆర్థిక సహాయం అందజేశారు .వరంగల్ నగరంలోని 39 వ డివిజన్ కు చెందిన సాక్షి పత్రిక విలేకర్ బుసరపు వెంకటేశ్వర్లు గత 3 నెలల క్రితం గుండె చికిత్స (స్టంట్) చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న వ్యాక్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ వ్యాక్ ఫౌండేషన్ ద్వారా రూ.12 వేలు చెక్కును పాత్రికేయుడికి అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ నా సోదరుడు డాక్టర్ వన్నాల అరవింద్ కుమార్ స్థాపించిన వ్యాక్ సమైక్య ఫౌండేషన్ ద్వారా గత 16 సంవత్సరాల నుండి పేదల కు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా వర్ధన్నపేట నియోజకవర్గం లోని పలు గ్రామాలలో సుమారు 600 కుటుంబాలకు నెలకు 10 కిలోల ఉచిత బియ్యం అందించడం తో పాటు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, వారి కంటి చూపు కొరకు ఆపరేషన్లు చేయించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులను కోల్పోయిన అనాధ పిల్లలు, పేద పిల్లల చదువుల కొరకు ఆర్థిక సహాయం, ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ,అనారోగ్యం తో ఉన్న పేదవారికి వారి చికిత్స కొరకు ఆర్థిక సహాయం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖీల వరంగల్ మండల అధ్యక్షులు తాళ్లపల్లి అర్జున్ , కాశిబుగ్గ మండల అధ్యక్షులు అపురూప సాయి, బీజేపీ నాయకులు అంకాల జనార్దన్ , ఇరుముల అరుణ్, దోమల భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ యువకుడికి వ్యాయమ విద్యలో డాక్టరేట్ ప్రధానం



**బయ్యారం/అక్టోబర్13ప్రజావినికిడి :** బయ్యారం మండల కేంద్రానికి చెందిన ఈసం లక్ష్మి నర్సయ్య,పూలమ్మ దంపతుల కుమారుడు ఈసం నాగేష్ తమిళనాడు అన్నామలై యూనివర్సిటీ లో రెగ్యులర్ పి హెచ్ డి డిగ్రీ నీ డా.కే.శివ కుమార్ ప్రొఫెసర్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో 'ఎఫెక్ట్ ఆఫ్ సక్ అండ్ ఏరోబిక్ ఇంటర్వెల్ ట్రైనింగ్ ఆన్ సెలెక్టెడ్ స్పీడ్ అండ్ ఎండ్యురెన్స్ పారామీటర్స్ అమాంగ్ స్టేట్ లెవెల్ ఖో- ఖో ప్లేయర్స్' అనే టాపిక్ పై చేసిన పరిశోధనకు గాను ఇండియన్ ఎగ్జామినర్ డా.ఎన్.మురళిరాజన్ ప్రొఫెసర్,అలగప్ప యూనివర్సిటీ ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేశారు. ఈ యొక్క డాక్టరేట్ పట్టా సాధించడానికి తన కుటుంబ సభ్యులే ప్రధానమైన కారకులనీ,అలాగే విద్యా నేర్పించిన గురువులు, స్నేహితుల మద్దతు వల్లనే డాక్టరేట్ సాధించడం జరిగిందనీ ఈసం నగేష్ ఒక ప్రకటనలో తెలిపారు.


# జూబ్లీహిల్స్‌లో 200 నామినేషన్లు వేస్తున్నాం

### తెలంగాణ మాల సంఘాల జేఏసీ ప్రకటన

హైదరాబాద్, **అక్టోబర్13ప్రజావినికిడి :**జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం జిల్లాల వారీగా 200 మంది మాలలు నామినేషన్లు వేసేందుకు సన్నద్ధమవుతున్నట్లు తెలంగాణ మాల సంఘాల జేఏసీ ప్రకటించింది. రాష్ట్రంలో ఆరు నెలలుగా జరిగిన ఉద్యోగ నియామకాల్లో ఎస్సీల్లోని 58 కులాలకు తీరని అన్యాయం జరిగిందని పేర్కొంది. కాంగ్రెస్‌ను ఓడించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు జేఏసీ ఛైర్మన్ మందాల భాస్కర్, అధ్యక్షుడు చెరుకు రాంచందర్ పేర్కొన్నారు. సోమవారం సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. 'ఎంపెరికల్ డేటా తీసుకుని, అన్ని వర్గాలతో చర్చించి వర్గీకరణ చేస్తామన్నారు. అవేవీ చేయకుండానే వర్గీకరణ చేసి 58 కులాల గొంతు కోశారు. రోస్టర్ పాయింట్ల కేటాయింపులో తీవ్ర అన్యాయం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు అనే ఆయుధంతో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పేందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం అని జేఏసీ నేతలు తెలిపారు.

# ప్రైవేట్ రంగానికి దోచిపెట్టడమెందుకు ?

**అక్టోబర్13ప్రజావినికిడి**
ఆరోగ్యశ్రీ పేరుతో వేలకోట్లు తగులబెడుతున్న ప్రభుత్వాలు, ప్రజా వైద్యరంగాన్ని పటిష్టం చేసే ఆలోచనలు చేయడం లేదు. వైఎస్ హయంలో ఉమ్మడి ఎపిలో మొదలైన ఈ పథకం ద్వారా ప్రైవేట్ ఆస్పత్రులు బాగుపడుతున్నాయి. ఈ పథకం కింద పెట్టే ఖర్చుతో జిల్లాకో పది ఆస్పత్రులను నిర్మించవచ్చు. కానీ ప్రైవేట్ మాఫియా గుప్పిట్లో ఉన్న ప్రభుత్వాలు ఈ పథకం కోసం తగలేస్తున్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్ కూడా ఇలాంటిదే. ఈ రెండు పథకాలు రాష్ట్రాల ఖజానాను కొల్లగొడుతున్నాయి. ఇకపోతే ప్రైవేట్ ఆస్పత్రులు ఆరోగ్యశ్రీ కింద వైద్యాన్ని సెకండ్ గ్రేడ్ సిటిజన్ల కింద అందిస్తున్నారు. ఆస్పత్రులకు వెళ్లిన పేషెంట్లకు గౌరవప్రదమైన వైద్యం అందడం లేదు. ఈ పథకం కింద వచ్చే వారికి బిల్లులో మదింపు చేసి ఎక్కువ చూపుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అలాగే వీరిని నాసిరకం మనుషులుగా ట్రీట్ చేస్తున్నారు. ప్రత్యేక వార్డులు, ప్రత్యేకంగా ట్రీట్‌మెంట్ ఇస్తున్నారు. దీనిపై ఎవ్వరు కూడా అడగడం లేదు. డబ్బులు తీసుకోవడంలో ఏ మాత్రం తగ్గని ప్రైవేట్ ఆస్పత్రి యాజమాన్యాలు, వైద్య చికిత్సలో మాత్రం డబ్బులున్న వారికి ఓ రకంగా, ఆరోగ్యశ్రీ కింద వచ్చే పేషెంట్‌లను మరోరకంగా ట్రీట్ చేస్తున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రాల్లో వైద్యరంగాన్ని బలోపేతం చేయాల్సింది. జనాభాకు తగ్గట్లుగా ఆస్పత్రులను నిర్మించి, ఆరోగ్యశ్రీ భారాన్ని తగ్గించాల్సిన అసవరం ఉంది. ఈ డబ్బులతో వందలాది ఆస్పత్రుల నిర్మాణం చేయవచ్చు. ఇకపోతే తెలంగాణలో నిర్మాణంలో ఉన్న ఆస్పత్రులను త్వరగా పూర్తి చేయాలి. ప్రైవేట్‌ను మంచి ఆస్పత్రులను అభివృద్ధి చేయాలి. ఎపిలో పిపిపి కింద ఆస్పత్రుల నిర్మాణం చేపట్టడం మంచి పరిణామం. వైద్య కళాశాలలను, ఆస్పత్రులను ఇదే తరహా అభివృద్ధి చేయాల్సిందే. దీనిపై నిజాలు తెలియకుండా విపక్ష వైసిపి నేతలు, దాని అధినేత జగన్ చేస్తున్న విమర్శల్లో అర్థం లేదు.ప్రభుత్వపరంగా వైద్య కళాశాలల ఏర్పాటుకు కేంద్రం నుంచి అనుమతులు తెస్తే ప్రస్తుత కూటమి ప్రభుత్వం వాటిని పబ్లిక్,




ప్రైవేటు భాగస్వామ్యం పేరిట ప్రైవేటుపరం చేస్తోందని వైసీపీ కొన్ని రోజులుగా విమర్శలు చేస్తోంది. పేదలకు వైద్యం అందకుండా చేస్తున్నారని విమర్శలు కురిపిస్తోంది. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు కావలసిన వైద్య కళాశాలలను ప్రభుత్వ, ప్రైవేటు మోడల్‌లో నిర్మించాలన్న నిర్ణయం తీసుకునే ముందు అందుకు గల కారణాలను వివరించి ఉంటే ఈ పంచాయితీ వచ్చేది కాదు. నిజానికి వైద్య కళాశాలలు అందుబాటులో లేకపోవడంతో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఏటా వేలాదిమంది విద్యార్థులు కోట్లాది రూపాయలను విదేశాలకు తగలేస్తున్నారు. అలా కాకుండా ఇక్కడే నాణ్యమైన వైద్యవిద్యను అందించగలిగితే డబ్బు వృధాకాదు. అంతేకాకుండా వాటికి అనుబంధంగా ఆస్పత్రులను బలోపేతం చేయాల్సి ఉంది. ఫ్యాకల్టీని, వైద్యులను కూడా సిద్దం చేసుకోవాలి. ఈ రకమైన ప్రయత్నాలు కూడా ప్రత్యామ్నాయంగా సాగాలి. వైద్య విద్యను బోధించే సిబ్బందిని సమకూర్చుకోకుండా కళాశాలలను ఏర్పాటు చేయడం సమర్థనీయం కూడా కాదు. సంక్షేమం పేరిట దుబారా ఖర్చు చేస్తున్న తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు విద్యా,వైద్యరంగాలను బలోపేతం చేసేందుకు అధిక నిధులను వెచ్చించాలి.. బడ్జెట్ కేటాయింపులు పెంచాలి. విద్య, వైద్య రంగాలపై ప్రభుత్వాలు భారీగా ఖర్చు చేస్తున్నప్పటికీ ప్రజలు ప్రైవేటు రంగం వైపే ఆకర్షితులవుతున్నారు. దీనిని కూడా ప్రభుత్వాలు అధ్యయనం చేయాలి. ప్రైవేటు రంగంలోని ఆస్పత్రుల్లో వైద్యంపైనే ప్రజలు మక్కువ పడుతున్నారు. గాంధ్ర, ఉస్మానియా, వరంగల్ ఎంజిఎం లాంటి ఆస్పత్రలకు వెళ్లాలనుకోవడం లేదు. గుంటూరు, విజయవాడ, తిరుపతిల్లో కూడా ఇలాంటి దుస్థితి ఉంది. ఈ ఆస్పత్రులను ముందుగా బలోపేతం చేయాలి. ప్రవైట్ ఆస్పత్రలుకు పోటీగా అన్నిరకాల వైద్యసేవలు, వైద్య సర్వీసులను అందుబాటులోకి తీసుకుని రావాలి. ప్రైవేట్ గుత్తాధిపత్యానికి తావు లేకుండా చేయగలిగితే పోటీతత్వం వల్ల ప్రజలకు మేలే జరుగుతుంది. విద్యా రంగంలో కూడా పోటీతత్వం పెరిగింది. తమ పిల్లలను పేరొందిన ప్రైవేటు విద్యా సంస్థల్లో చేర్చడానికే ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు బడుగు బలహీన వర్గాల పిల్లలకే పరిమితం అవుతున్నాయి. నిజానికి ప్రైవేటు రంగంలోని పాఠశాలల్లో ఇరుకు గదుల్లో చదువు చెబుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలకు విశాలమైన క్రీడా మైదానాలు కూడా ఉన్నా ఆసక్తి కనిపించడం లేదు. అధిక జీతాలతో ఉపాధ్యాయులను నియమిస్తున్నా..కూడా ఫలితం కానరావడం లేదు. ఈ క్రమంలో ప్రైవేట్‌లో చదివే విద్యార్థులకు ఇంజనీరింగ్‌లో ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వడం న్యాయనం కాదు. దీనిపై ప్రభుత్వాలు ఆలోచనలు చేయాలి. విద్య, వైద్య రంగాలపై వేల కోట్లు ఖర్చు చేస్తున్నప్పటికీ ఫలితం మాత్రం అంతంత మాత్రంగానే ఉంటోంది. అంటే సక్రమంగా నిధుల వెచ్చింపు జరగడం లేదని గుర్తించాలి. అరకొర సౌకర్యాలే ఉన్నప్పటికీ ప్రైవేటు విద్యా సంస్థల వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారు. మెరుగైన విద్య, వైద్యం ఇతర సౌకర్యాల కోసం ప్రభుత్వాలు తమ ప్రాధాన్యం పెంచాలి. విద్య, వైద్య రంగాలలో కూడా ప్రభుత్వ సంస్థలు ప్రైవేటు రంగంతో పోటీ పడేలా చేయాలి. ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో నమ్మకం పోతోందనడానికి ప్రైవేట్ పోటీ పెరగడమే. ప్రభుత్వ రంగంలో ఆస్పత్రులను తీర్చిదిద్దితే ఆరోగ్యశ్రీ లాంటి పథకాలు అవసరం ఉండదు. ప్రభుత్వ విద్యా,వైద్యరంగంలో జవాబుదారీతనం కూడా తీసుకుని రావాలి. వీటిపై అజమాయిషీ కూడా పెంచాలి. అరకొర సౌకర్యాలు ఉన్న ప్రైవేటు ఆస్పత్రులు కూడా బాగానే నడుస్తున్నాయి. అన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీ ప్రభుత్వ ఆస్పత్రులు ప్రజల్లో విశ్వాసం కల్పించలేకపోతున్నాయి. ఇందుకు ప్రధాన కారణం సిబ్బందిలో జవాబుదారీతనం లేకపోవడమే. ఆస్పత్రులైనా, కళాశాలలైనా నిపుణులైన ఫ్యాకల్టీ ఉన్నప్పుడే వాటిపై ప్రజలకు నమ్మకం కలుగుతుంది. పేరొందిన డాక్టర్లతోనే వైద్యం చేయించుకోవాలని ఎవరైనా కోరుకుంటారు. అలానే సరైన ఫ్యాకల్టీ ఉన్న వైద్య కళాశాలల్లో చేరడానికే విద్యార్థులు ఆసక్తి చూపుతారు. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తీసుకువచ్చిన ఫీజుల చెల్లింపు పథకం ఫలితంగా ఇంజనీరింగ్ కళాశాలలు పుట్టగొడుగుల్లా ఏర్పడ్డాయి. ఫలితంగా రెండు రకాలుగా నష్టం జరిగింది. ఇంజనీరింగ్ విద్య నాణ్యత దెబ్బతింది. ఆయా కళాశాలలు మూతపడ్డాయి. నాణ్యతలేని ఇంజనీరింగ్ విద్యను అభ్యసించిన వేల, లక్షల మంది ఇంజనీరింగ్ పట్టభద్రులు నిరుద్యోగులుగా మన కళ్ల ముందే కనిపిస్తున్నారు. ఇంజనీరింగ్ విద్యతో పోలిస్తే వైద్య విద్యలో ఫ్యాకల్టీ ప్రాధాన్యం అధికంగా ఉంటుంది. ఇదే విషయాన్ని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి పదేపదే చెబుతున్నారు. దీనిని సాకారం చేయాల్సి ఉంది. తెలుగునాట ఇద్దరు సిఎంలు కూడా ఈ రెండు రంగాలను పట్టాలకెక్కించాల్సిందే. ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్‌మెంట్‌లతో పనిలేకుండా చేయగలగాలి. అప్పుడే రాష్ట్రాలు పురోగమిస్తాయి.

# భవిష్యత్ తరాలకు ఆదర్శంగా రాజధాని

**ప్రపంచంలోనే అద్భుత నగరిగా అమరావతి**

**రాజధాని రైతుల త్యాగాన్ని మరువలేం**

**వారు పడ్డ కాష్టాలన్నీ గర్తున్నాయి**

**వారి సమస్యలను పరిస్కరించే బాధ్యత మాదే**

**సిఆర్‌డిఎ కార్యాలయ ప్రారంభోత్సవంలో సిఎం చంద్రబాబు**





అమరావతి, **అక్టోబర్13ప్రజావినికిడి**
దేశంలోనే కాకుండా ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అత్యద్భుత నరగంగా అమరావతి రాజధాని నిర్మాణం కాబోతున్నదని సిఎం చంద్రబాబు అన్నారు. దేవతల రాజధాని అమరావతి ఎలా ఉంటుందో కానీ, మన రాజధాని అమరావతి అంతకుమించి ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇది కేవలం రాజధాని మాత్రమే కాదని, మనభవిష్యత్ ఆశలకు తార్కాణంగా ఉంటుందన్నారు. అలాగే రాజధాని అమరావతి ప్రాంత రైతుల త్యాగాలను ఎప్పటికీ మరువనని సీఎం చంద్రబాబు అన్నారు. భూములు ఇచ్చిన రైతుల అవస్థలు చూశానని.. రోడ్డెక్కి ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు. రాజధాని ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. అమరావతిలో సీఆర్డీఏ కార్యాలయాన్ని సోమవారం ప్రారంభించిన అనంతరం సీఎం మాట్లాడారు. ఇవాళ చాలా ఆనందంగా ఉంది. మొదటిగా సీఆర్డీఏ భవనం ప్రారంభమైంది. తొలిసారి ల్యాండ్ పూలింగ్ కింద భూములిచ్చిన చరిత్ర అమరావతి రైతులది. రాబోయే రోజుల్లో ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు వస్తాయి. రాష్ట్ర విభజన జరిగినప్పుడు రాజధాని కూడా లేని పరిస్థితిలో విభజన జరిగింది. రాజధాని ఎక్కడో చెప్పకుండా అప్పటి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విభజన చేసింది. రాష్ట్ర భవిష్యత్తుకు ఉపయోగపడేలా.. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా నిర్మించాలని ఆనాడు నిర్ణయం తీసుకున్నాం. విజయవాడ-గుంటూరు మధ్యలో రాజధాని ఉంటే బాగుంటుందని నిర్ణయించాం. అప్పటికే ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్ తయారు చేశాం. రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చేందుకు రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. ప్రపంచ చరిత్రలో ఇంత పెద్ద మొత్తంలో భూసమీకరణ జరిగింది ఒక్క అమరావతిలోనే. గతంలో హైటెక్ సిటీ నిర్మించినప్పుడు నా విజన్ చెబితే అవహేళన చేశారు. హైదరాబాద్‌లో 5 వేల ఎకరాల్లో ఎయిర్‌పోర్టు నిర్మించాం. ఎయిర్‌పోర్టుకు భూమి ఇవ్వాలని ఆనాడు కోరితే రైతులు వెంటనే ఇచ్చారు. అక్కడ భూములు కొన్నవారు బ్రహ్మాండంగా బాగుపడ్డారని చంద్రబాబు అన్నారు. ఇప్పుడు ఇక్కడి రైతులు కూడా బాగుపడతారని హామీ ఇస్తున్నానని అన్నారు. రాజధాని రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ముగ్గురికి చంద్రబాబు బాధ్యతలు అప్పగించారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్‌కు అప్పగిస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఏ సమస్య ఉన్నా ఈ ముగ్గురు నేతలతో చెప్పి పరిష్కరించుకోవాలని సూచించారు. నేతలు సైతం తరచూ రైతులతో సమావేశాలు నిర్వహించాలని సీఎం ఆదేశించారు.రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి రాజధాని లేకుండా రాష్ట్రం ఏర్పడిందన్నారు. రాజధాని ఎక్కడ పెట్టాలో నిర్ణయించడానికి నాడు కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం కమిటీ వేసిందని తెలిపారు. రాజధాని ఎక్కడ పెట్టాలనే అంశాన్ని కూడా చెప్పకుండా విభజన చేశారని.. రాజధాని కోసం జాగా కూడా లేని పరిస్థితుల్లో రాష్ట్ర విభజన చేశారని అన్నారు. రాజధాని విషయంలో నాటి యూపీఏ ప్రభుత్వం లేనిపోని పంచాయితీ పెట్టిందని విమర్శించారు.రాష్ట్రం మధ్యలో రాజధాని పెడితే అందరికీ బాగుంటుందని ఇక్కడ ఏర్పాటు చేశామని చెప్పారు. బెస్ట్ రాజధాని నిర్మిస్తున్నామని... గ్రీన్ ఫీల్డ్ రాజధాని నిర్మిస్తున్నామని వెల్లడించారు. రాజధాని నిర్మాణానికి భూమి కావాలని.. ప్రణాళికలకు అనుగుణంగా రాజధాని నిర్మించగలరా అని అనుమానపడ్డారని అన్నారు. సైబరాబాద్ నిర్మించిన అనుభవంతో అమరావతి నిర్మాణం ప్రారంభించామని.. భూమి కోసం ఎదురు చూస్తున్న సమయంలో అమరావతి రైతులు తనకు దారి చూపారని సీఎం వెల్లడించారు. రైతులు ఐదు సంవత్సరాలు ఇబ్బందులు పడ్డారని.. రాజధాని




వేశ్యల ప్రాంతమని మాట్లాడారని.. ఎడారి, స్మశానం అన్నారని మండిపడ్డారు. ఇంత మంచి ప్రాంతం ఎక్కడా ఉండదన్నారు. 30, 40 లక్షల ఎకరాలు సాగు చేసే నది కృష్ణా నది ఇక్కడ పారుతోందని, ప్రపంచంలో ఎక్కడా లేని సిటీ అమరావతి అని తెలిపారు. ఇక్కడ గ్రీనరీ అద్భుతంగా వస్తుందని.. ఇక్కడ బ్లూ , గ్రీన్ సిటీగా అమరావతి ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గతంలో జరిగిన తప్పుకు మీరు, నేను, రాష్ట్ర ప్రజలు ఎంత అనుభవించారో చూశారు. ఇకపై ఎన్‌డీఏ ప్రభుత్వం శాశ్వతంగా ఉండాలి. అమరావతి కన్నా విశాఖ ముందుకు వెళుతోంది. అమరావతికి శంకుస్థాపన సమయంలో పవిత్ర ప్రాంతాల నుంచి మట్టి నీరు తెచ్చారు. పార్లమెంట్ మట్టి, యమునా నది నీటిని ప్రధాని తెచ్చారు. అందుకే అమరావతి నిలిచింది. రైతులను నేను మరిచిపోను.. మరిచిపోతే త్యాగాన్ని మరిచిపోయినట్టే' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అమరావతి నిర్మాణంతో ఆదాయం సృష్టిస్తుందన్నారు. హైదరాబాద్ ఇప్పుడు తెలంగాణకు 70శాతం ఆదాయాన్ని సమకూరుస్తోందని అన్నారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశాఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## ప్రధాని రాక ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి భరత్



కర్నూల్, **అక్టోబర్13ప్రజావినికిడి** టూరిజం కారిడార్‌పై సీఎం చంద్రబాబు ఫోకస్ పెట్టారని మంత్రి టీజీ భరత్ తెలిపారు. అనంతపూర్, కర్నూలు ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. శ్రీశైలంలో ఫైవ్ స్టార్ హోటల్ నిర్మాణం కానుందని చెప్పారు. ప్రధాని మోదీ వస్తున్నందున చాలా అంచనాలు ఉన్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. నాటి రాజధాని కర్నూలుపై ప్రధాని మోదీకి అవగాహన ఉంటుందని చెప్పారు. కర్నూలుకి మోదీ వరం ఇస్తారని తాను ఆశిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. జిఎస్టీ తగ్గింపుతో ప్రజలకు చాలా మేలు జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ పర్యటనను ప్రజలు విజయవంతం చేయాలని మంత్రి టీజీ భరత్ కోరారు. ప్రధాని మోదీ రాక కోసం కూటమి ప్రభుత్వం భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. ప్రధాని సభను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. కడపలో మహానాడు.. అనంతపురంలో సూపర్ సిక్స్ సభలు సక్సెస్ అయ్యాయని హర్షం వ్యక్తం చేశారు. కర్నూలును డ్రోన్ హబ్‌గా కూటమి ప్రభుత్వం మార్చనుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు సమాంతర అభివృద్ధి జరగాలన్నదే సీఎం చంద్రబాబు ఆకాంక్ష అని వివరించారు. కూటమి సర్కారు అన్ని జిల్లాల అభివృద్ధికి కృషి చేస్తోందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. వీరంతా ప్రధాని రాక సందర్భంగా ఏర్పాట్లు పరిశీలించారు. 16న ప్రధాని పర్యటించే ప్రాంతాలను పరిశీలించి, అధికారులతో సమీక్షించారు.

## పోలీస్ శాఖను మూసేయడం మంచిది


**ఆదేశాలు ఇచ్చినా అమలు చేయకపోతే ఎలా**

**పరకామణి విచారణ సందర్భంగా హైకోర్టు ఆగ్రహం**

అమరావతి, **అక్టోబర్13ప్రజావినికిడి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు శాఖను మూసివేయడం మేలని ఏపీ హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. రాష్ట్రంలో డీజీపీ, పోలీసు శాఖ నిద్రపోతోందని.. పోలీసు వ్యవస్థ పనిచేసేది ఇలాగేనా అని ప్రశ్నించింది. తిరుపతి పరకామణి కేసు విచారణ సందర్భంగా పోలీసు శాఖ పనితీరుపై హైకోర్టు ఆగ్రహించిందది. రికార్డులు సీజ్ చేయమని సెప్టెంబర్ 19వ తేదీన ఉత్తర్వులు ఇచ్చినా ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించింది. సీఐడీలో ఐజీ పోస్టు లేదనే కారణంతో ఆదేశాలు అమలు చేయరా..? అని నిలదీసింది. నిబద్ధత ఉంటే ఐజీ స్థాయి అధికారిని నియమించి రికార్డులు సీజ్ చేయమని డీజీపీ ఇప్పటికే ఆదేశాలు ఇచ్చేవారని స్పష్టం చేసింది. ఈ కేసు దర్యాప్తులో కీలకమైన రికార్డులను సీజ్ చేయడంలో డీజీపీ విఫలం అయ్యారని ÷ర్ అయింది ఏపీ హై కోర్టు. ఆధారాలను తారుమారు చేసేందుకు వీలుగా తప్పు చేసిన వారికి పోలీసులు సహకరించారని ఆరోపించింది. పోలీసు శాఖ చర్యలే ఈ కేసులో ఎంత నిజాయితీగా వ్యవహరించాయో చెబుతున్నాయని ఎద్దేవా చేసింది. రికార్డులు సీజ్ చేసి హైకోర్టు ముందు ఉంచాలని సీఐడీ డీజీకి ఆదేశాలు జారీ చేసింది. ఈ విచారణ అక్టోబర్ 17వ తేదీకి వాయిదా వేసింది. పరకామణిలో అక్రమాలపై ఇచ్చిన ఆదేశాలు అమలు చేయకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది ఏపీ హైకోర్టు.

## కొత్త మద్యం పాలసీపై పిటిషన్

**విచారణ 2వారాలకు వాయిదా**



హైదరాబాద్, **అక్టోబర్13ప్రజావినికిడి**
తెలంగాణలో కొత్త మద్యం పాలసీపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. అనిల్‌కుమార్ అనే వ్యక్తి ఈ పిటిషన్ దాఖలు చేశాడు. ఒక్కో దరఖాస్తుకు రూ. 3 లక్షల రుసుం పెట్టారని పిటిషన్‌లో అభ్యంతరం వ్యక్తం చేశాడు. లాటరీలో షాపు దక్కకపోతే రూ. 3 లక్షలు అబ్కారీ శాఖకే వెళ్తాయని.. డబ్బును తిరిగిచ్చేలా ఆ శాఖను ఆదేశించాలని పిటిషనర్ విజ్ఞప్తి చేశాడు. లిక్కర్ పాలసీపై జారీ చేసిన జీవోను కొట్టివేయాలని కోరాడు. దీనిపై అబ్కారీశాఖ కమిషనర్‌కు నోటీసులు జారీ చేస్తూ విచారణను హైకోర్టు రెండు వారాలకు వాయిదా వేసింది.



# తెగ కష్టపడ్డ టీమిండియా బౌలర్లు

మూడు రోజుల్లో ముగిసిపోతుందని అనుకున్న రెండో టెస్టుని నాలుగో రోజు దాకా తీసుకొచ్చింది వెస్టిండీస్.. ఇన్నింగ్స్ ఓటమి నుంచి తప్పించుకోవడమే కష్టమనుకుంటే.. ఏకంగా 121 పరుగుల లక్ష్యాన్ని భారత్ ముందు ఉంచింది. 311 పరుగుల వద్ద 9వ వికెట్ పడితే ఆఖరి వికెట్ తీసేందుకు 22 ఓవర్లు పాటు ఆపసోపాలు పడింది భారత జట్టు.. జాన్ కాంపెల్, షై హెూప్ సెంచరీలకు తోడు జస్టన్ గ్రీవ్స్, జేడన్ సీల్స్ ఆఖరి వికెట్‌కి జోడించిన 79 పరుగుల భాగస్వామ్యం కారణంగా రెండో ఇన్నింగ్స్‌లో 118.5 ఓవర్లు బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ జట్టు, 390 పరుగులకి ఆలౌట్ అయ్యింది.తొలి ఇన్నింగ్స్ భారత జట్టు 518/5 పరుగులు చేయగా వెస్టిండీస్ 248 పరుగులకి ఆలౌట్ అయ్యింది. 270 పరుగులు వెనకబడిన వెస్టిండీస్, నాలుగో ఇన్నింగ్స్‌లో భారత్ ముందు 121 పరుగుల టార్గెట్ పెట్టింది.. వెస్టిండీస్ కెప్టెన్ రోస్టన్ ఛేజ్ 40 పరుగులతో రాణించాడు. భారత బౌలర్లలో మహ్మద్ సిరాజ్ 2 వికెట్లు తీయగా కుల్దీప్ యాదవ్, జస్ప్రిత్ బుమ్రా మూడేసి వికెట్లు తీశాడు. 33 ఓవర్లు బౌలింగ్ చేసిన రవీంద్ర జడేజా ఒకే వికెట్ పడగొట్టాడు. వాషింగ్టన్ సుందర్‌కి ఓ వికెట్ దక్కాయి.భారత జట్టు ఈ ఏడాది టెస్టుల్లో 10 సెంచరీలు అప్పగించింది. గత ఏడాది కూడా భారత్‌పై ప్రత్యర్థి బ్యాటర్లు 10 సెంచరీలు చేశారు. అయితే విరాట్ కోహ్లీ కెప్టెన్సీలో ఆడిన 8 ఏళ్లలో భారత జట్టు... ఏ ఏడాది కూడా టెస్టుల్లో 10, అంతకంటే ఎక్కువ సెంచరీలు ఇచ్చింది లేదు.. వెస్టిండీస్ జట్టు, నేపాల్ చేతుల్లో టీ20 సిరీస్ ఓడి, ఇండియాలో అడుగుపెట్టింది. అలాంటి టీమ్‌పైన 10వ వికెట్ తీసేందుకు జస్ప్రిత్ బుమ్రా, జడేజా, సిరాజ్ వంటి స్టార్లు, సీనియర్ బౌలర్లు ఉన్న టీమ్.. తెగ కష్టపడడం చూసి టీమిండియా ఫ్యాన్స్ షాక్ అయ్యారు. వెస్టిండీస్‌పైనే ఇలా ఉంటే, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ వంటి టీమ్స్‌తో మ్యాచుల సమయంలో పరిస్థితి ఏంటని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..

# గెలుపు ముంగిట టీమిండియా!

**సరికొత్త హిస్టరీ లిఖించనున్న గిల్ సేన**

**విజయానికి మరో 58 పరుగుల దూరం**

**వెస్టిండీస్ రెండో ఇన్నింగ్స్‌లో 390 ఆలౌట్**

**వికెట్ల వేటలో చెమటోడ్చిన భారత బౌలర్లు..**



వెస్టిండీస్‌తో రెండో టెస్ట్‌లో టీమిండియా విజయం ముంగిట నిలిచింది. 121 పరుగుల లక్ష్యఛేధన కోసం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియా నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి 18 ఓవర్లలో వికెట్ నష్టానికి 63 పరుగులు చేసింది. విజయానికి మరో 58 పరుగుల దూరంలో నిలిచింది. క్రీజులో కేఎల్ రాహుల్(25 బ్యాటింగ్)తో పాటు సాయి సుదర్శన్(30 బ్యాటింగ్) ఉన్నాడు. దూకుడుగా ఆడే క్రమంలో వారికన్ బౌలింగ్‌లో యశస్వి జైస్వాల్(8) క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు.అంతకుముందు 173/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన వెస్టిండీస్ రెండో ఇన్నింగ్స్‌లో 390 పరుగులకు ఆలౌటైంది. జాన్ కాంప్‌బెల్(199 బంతుల్లో 12 ఫోర్లు, 3 సిక్స్‌లతో 115), షైహెూప్(214 బంతుల్లో 12 ఫోర్లు, 2 సిక్స్‌లతో 103) సెంచరీలతో చెలరేగగా.. జస్టిన్ గ్రీవ్స్(85 బంతుల్లో 3 ఫోర్లతో 50 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించాడు.జైడెన్స్ సీల్స్(32)తో కలిసి జస్టిన్ గ్రీవ్స్ ఆఖరి వికెట్‌కు 79 పరుగులు జోడించాడు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా(3/44), కుల్దీప్ యాదవ్(3/104) మూడేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్(2/43) రెండు వికెట్లు పడగొట్టాడు. రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్‌కు చెరో వికెట్ దక్కింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 518/5 భారీ స్కోర్ వద్ద డిక్లేర్ చేయగా.. వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 248 పరుగులకు ఆలౌట్ అయిన సంగతి తెలిసిందే.వెస్టిండీస్‌ను ఆలౌట్ చేసేందుకు భారత బౌలర్లు చెమటోడ్చారు. ముఖ్యంగా జాన్ కాంప్‌బెల్, షైహెూప్ జోడీని విడదీసేందుకు తీవ్రంగా ఇబ్బంది పడ్డాడు. తొలి ఇన్నింగ్స్‌లో 81.5 ఓవర్లు బౌలింగ్ చేసిన భారత బౌలర్లు తీవ్రంగా అలసి పోయారు. పిచ్ కూడా పూర్తిగా బ్యాటింగ్‌కు అనుకూలంగా మారడం విండీస్‌కు కలిసొచ్చింది. కాంప్‌బెల్ కెరీర్‌లో తొలి సెంచరీ సాధించాడు. సెంచరీ అనంతరం కాంప్‌బెల్‌ను జడేజా వికెట్ల ముందు బోల్తా కొట్టించడంతో వెస్టిండీస్ 252/3 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్‌లో షైహెూప్ 204 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అతన్ని మహమ్మద్ సిరాజ్ క్లీన్ బౌల్డ్ చేయడంతో విండీస్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. రోస్టన్ చేజ్(40), టెవిన్ ఇమ్లాచ్(12), ఖారీ పీర్రె(0)లను కుల్దీప్ యాదవ్ ఔట్ చేయగా.. జోమెల్ వార్రికన్(3), అండర్సన్ ఫిలిప్(2)లను బుమ్రా పెలియన్ చేర్చాడు. ఈ పరిస్థితుల్లో జైడెన్ సీల్స్‌తో కలిసి జస్టిన్ గ్రీవ్స్ పోరాడాడు. దాంతో విండీస్ 361/9 స్కోర్‌తో టీ బ్రేక్‌కు వెళ్లింది. ఆఖరి సెషన్‌లోనూ ఈ జోడీ సాధికారి కంగా ఆడింది. ముఖ్యంగా జస్టిన్ గ్రీవ్.. భారత బౌలర్ల సహనాన్ని పరీక్షించాడు. జైడెన్ సీల్స్‌ను బుమ్రా ఔట్ చేయడంతో వెస్టిండీస్ పోరాటం ముగిసింది.

# కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించనున్నాడా!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2008లో ప్రారంభమైంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు గత 18 సీజన్లుగా ఆడుతున్న ఆటగాళ్లను తీసుకుంటే, ప్రస్తుతం ఎంఎస్ ధోని, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ మాత్రమే మిగిలి ఉన్నారు. 44 ఏళ్ల ధోని గత సీజన్‌లో %జూఖ% జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. అతను అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయి 5 సంవత్సరాలు అయింది. కానీ, గత 5 ఐపీఎల్ సీజన్లలో ధోనీ ఆడుతూనే ఉన్నాడు. రాబోయే 19వ సీజన్‌లోనూ ధోనీ ఆడతారని సిగ్నల్ ఇచ్చారు. అయితే అతను కెప్టెన్‌గా ఉంటాడా.. లేదా వికెట్ కీపర్‌గా కొనసాగుతాడా అనేది తెలియాల్సి ఉంది. అతని కెప్టెన్సీలో ఇప్పటి వరకు 5 ఐపీఎల్ ట్రోఫీలు నెగ్గింది చెన్నై సూపర్ కింగ్స్ జట్టు. ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ గత రెండు సంవత్సరాలుగా జట్టుకు ప్రభావవంతమైన ఆటగాడిగా ఉన్నాడు. అతను ఓపెనింగ్ స్లాట్‌లో స్థిరమైన ఆటగాడు. అదే సమయంలో, రాబోయే 2026 సీజన్ రోహిత్ శర్మ భవిష్యత్తును నిర్ణయించే సిరీస్ అవుతుంది. ప్రస్తుతం అతని వయస్సు 38 సంవత్సరాలు. అతని కెప్టెన్సీలోనూ ముంబయి జట్టు 5 ట్రోఫీలను గెలుచుకుంది. మరోవైపు, విరాట్ కోహ్లీ 2022 నుండి అంటే గత 4 సీజన్లలో ఓపెనర్‌గా ఉన్నాడు. విరాట్ కోహ్లీ గత ఏడాది తన తొలి ఐపీఎల్ ట్రోఫీని కూడా ముద్దాడాడు. ట్రోఫీ గెలిచిన తర్వాత ఏడ్చిన విరాట్ కోహ్లీ.. ఇంకా చాలా ఏళ్లు ఆట కొనసాగించాలని భావించాడు. ఈ పరిస్థితిలో 2026కి ముందు విరాట్ కోహ్లీ ఆర్సీబీ తో తన కాంట్రాక్ట్‌ను పొడిగించలేదని వార్తలు వినిపిస్తున్నాయి. దీని అర్థం అతను ఆర్సీబీతో ఎక్కువ కాలం ప్రయాణించకూడదని అనుకుంటున్నారట. త్వరలోనే విరాట్ కోహ్లీ అన్నీ ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించే అవకాశం ఉందని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి. ఓ క్రికెట్ విశ్లేషకులు తన వ్యక్తిగత సోషల్ మీడియాలో ఇదే అనుమానాన్ని వ్యక్తం చేశారు. తాజాగా వచ్చిన సమాచారం మేరకు 2026కు సంబంధించి విరాట్ కోహ్లీ బ్రాండ్ ఒప్పందాన్ని కొనసాగించడం లేదని తెలుస్తోంది. ఈ క్రమంలో విరాట్ కోహ్లీ లేకుండానే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు రాబోయే ఐపీఎల్‌కు సిద్ధమవుతుందని ప్రచారం జోరుగా జరుగుతోంది. అలాగే, గత సీజన్‌లో కెప్టెన్సీని విరాట్ కోహ్లీకి ఇస్తామని మేనేజ్‌మెంట్ చెప్పిన క్రమంలో అందుకు దాన్ని తిరస్కరించినట్లు సమాచారం. కొత్త కెప్టెన్‌గా రజత్ పటిదార్‌ను ఎంపిక చేయమని సలహా ఇచ్చినట్లు తెలుస్తోంది. 2024లో భారత జట్టు ఐసీసీ టీ20 ప్రపంచ కప్ గెలిచిన తర్వాత విరాట్ కోహ్లీ టీ20ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. అదే విధంగా ఈ ఏడాది టెస్టు క్రికెట్‌కు కూడా తాను రిటైర్మెంట్ ప్రకటించారు విరాట్ కోహ్లీ. దీని అర్థం విరాట్ కోహ్లీ వన్డేలు.. ఐపీఎల్‌లో మాత్రమే ఆడతాడని. 2027 ఐసీసీ ప్రపంచ కప్ వరకు విరాట్ కోహ్లీ ఆడటం కూడా సందేహమే. అలాంటప్పుడు, విరాట్ కోహ్లీ వన్డేలు ఆడే వరకు ఐపీఎల్‌లో ఆడతాడు. అతను దాని నుండి రిటైర్ అయితే, అతను ఐపీఎల్ నుండి కూడా రిటైర్ అయ్యే అవకాశం ఉంది. 2027లో విరాట్ కోహ్లీ ఐపీఎల్ నుంచి రిటైర్ అయ్యే అవకాశం ఉంది. 2028 ఐపీఎల్ సీజన్ కు ముందు మెగా వేలం జరగనుంది కాబట్టి, ఆ సమయంలో విరాట్ కోహ్లీ తన రిటైర్మెంట్ ప్రకటించే అవకాశం ఉంది. అందువల్ల, విరాట్ కోహ్లీ 2026, 2027 ఐపీఎల్ సీజన్లలో ఆడతాడని ఆశించవచ్చు.



# దిగ్గజాలను వెనక్కునెత్తిన మంధానా



వన్డే క్రికెట్‌లో అత్యంత వేగంగా 5,000 పరుగులు చేసిన బ్యాటర్‌గా టీమిండియా బ్యాటర్‌గా స్మృతి మంధానా నిలిచింది. 2025 మహిళల ప్రపంచ కప్ 13వ మ్యాచ్‌లో భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన మ్యాచ్‌లో ఆమె ఈ ఘనత సాధించింది. ఈ మ్యాచ్‌లో స్మృతి మంధానా అర్ధ శతకం (80 పరుగులు) చేసింది. ప్రతికా రావల్‌తో కలిసి 155 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. మంధానా వన్డే క్రికెట్‌లో అత్యంత వేగంగా పరుగులు చేసిన విషయంలో విరాట్ కోహ్లీ, వివ్ రిచర్డ్స్‌ను కూడా అధిగమించింది. భారత జట్టు నిర్ణీత ఓవర్లలో 330 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా జట్టు 49 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. భారత్ కు వరుసగా రెండో ఓటమి ఓదురైంది.విరాట్ కోహ్లీ , వివియన్ రిచర్డ్స్ వన్డే క్రికెట్‌లో 5,000 పరుగులు చేయడానికి 114 ఇన్నింగ్స్‌లు ఆడారు. అయితే స్మృతి మంధానా వన్డే కెరీర్‌లో 112వ ఇన్నింగ్స్‌లో 5 వేల పరుగులు పూర్తి చేసింది. మంధానా మహిళల వన్డే క్రికెట్‌లో అత్యంత వేగంగా 5,000 పరుగులు పూర్తి చేసింది. అంతకుముందు ఈ రికార్డు వెస్టిండీస్ దిగ్గజ బ్యాటర్ స్టెఫానీ టేలర్ పేరిట ఉంది, ఆమె 129 ఇన్నింగ్స్‌లలో ఐదు వేల పరుగుల మార్క్ చేరుకుంది. పురుషులు, మహిళల క్రికెట్ రికార్డులను పరిశీలిస్తే, స్మృతి మంధానా అత్యంత వేగంగా 5 వేల పరుగులు పూర్తి చేసిన వారిలో మూడో స్థానంలో నిలిచింది. ఈ విషయంలో బాబర్ ఆజం (97 ఇన్నింగ్స్‌లు), హాషీమ్ ఆమ్లా (101 ఇన్నింగ్స్‌లు) మాత్రమే మంధాన కంటే ముందున్నారు. మంధానా 112 ఇన్నింగ్స్‌లతో ఈ జాబితాలో 3వ స్థానంలో నిలిచింది. ఈ క్రమంలో బ్యాటింగ్ దిగ్గజాలైన వివ్ రిచర్డ్స్, విరాట్ కోహ్లీలు (114 ఇన్నింగ్స్)లను అధిగమించింది. ఒక క్యాలెండర్ సంవత్సరంలో 1,000 %ాణ×% పరుగులు చేసిన ప్రపంచంలోని మొదటి మహిళా క్రికెటర్ స్మృతి మంధానా. ఆస్ట్రేలియాతో జరిగిన ప్రపంచ కప్ మ్యాచ్‌లో మంధాన ఈ ఘనత సాధించింది. ఈ విషయంలో ఆస్ట్రేలియాకు చెందిన బెలిండా క్లార్క్ రెండో స్థానంలో నిలిచింది. ఆమె 1997లో చేసిన 970 పరుగులు ఇప్పటివరకూ అత్యధికం. మంధానా ఈ ఏడాది వన్డేల్లో 4 సెంచరీలు చేసి తన బ్యాట్ తో రఫ్ఫాడిస్తోంది. ఈ క్రమంలో 2025లో అత్యధిక వన్డే పరుగులు చేసిన మహిళా క్రికెటర్‌గా నిలిచింది.

# సిక్సర్‌తో సెంచరీ పూర్తి చేసిన జాన్ క్యాంప్‌బెల్

వెస్టిండీస్ ఓపెనర్ జాన్ క్యాంప్‌బెల్ టీమిండియాపై అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. ఢిల్లీ టెస్ట్ మ్యాచ్‌లో రెండో ఇన్నింగ్స్‌లో సెంచరీ సాధించి జట్టుకు భారీ ఊరటనిచ్చాడు. 173 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో తన సెంచరీని పూర్తి చేసిన క్యాంప్‌బెల్.. ఆ మైలురాయిని సిక్సర్ కొట్టి అందుకోవడం విశేషం. ఈ సెంచరీ వెస్టిండీస్‌కు చాలా కీలకం. ఎందుకంటే, తొలి ఇన్నింగ్స్‌లో తక్కువ స్కోర్‌కే ఆలౌట్ అయిన విండీస్.. ఇన్నింగ్స్ ఓటమి ప్రమాదం నుంచి తప్పించుకోవడానికి ఈ సెంచరీ బాగా ఉపయోగపడింది.జాన్ క్యాంప్‌బెల్‌కు తన టెస్ట్ కెరీర్‌లో తొలి సెంచరీ కోసం చాలా కాలం వేచి ఉండాల్సి వచ్చింది. ఇందుకోసం అతను ఏకంగా 6 సంవత్సరాలు, 25 టెస్ట్ మ్యాచ్‌లు, 50 ఇన్నింగ్స్‌ల పాటు ఎదురుచూశాడు. ఈ సుదీర్ఘ ప్రయాణంలో అతను మూడు సార్లు హాఫ్ సెంచరీలు సాధించినా, వాటిని సెంచరీగా మలచలేకపోయాడు. కానీ, భారత గడ్డపై రెండోసారి ఆడుతూ ఈ అరుదైన ఘనతను సాధించాడు. అంతకుముందు 2019లో లక్నోలో ఆఫ్ఘనిస్థాన్‌పై ఆడిన టెస్ట్‌లో అతని అత్యధిక స్కోరు 55 పరుగులు. ఢిల్లీ టెస్ట్ సెంచరీ కంటే ముందు అతని బెస్ట్ టెస్ట్ స్కోరు 68 పరుగులు మాత్రమే.జాన్ క్యాంప్‌బెల్ ఢిల్లీ టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో సెంచరీ మాత్రమే కాదు, తన సహచర బ్యాటర్ షే హెూప్‌తో కలిసి భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ ఇద్దరూ మూడో వికెట్‌కు ఏకంగా 295 బంతుల్లో 177 పరుగుల భాగస్వామ్యాన్ని జోడించారు. ఈ కీలకమైన, భారీ భాగస్వామ్యం కారణంగానే ఇన్నింగ్స్ ఓటమి ప్రమాదం అంచున ఉన్న వెస్టిండీస్ జట్టు ఆ ప్రమాదం నుంచి సులభంగా బయటపడగలిగింది. వారి ప్రదర్శన వెస్టిండీస్‌ను పోటీలో నిలబెట్టింది.జాన్ క్యాంప్‌బెల్ 199 బంతుల్లో 115 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. రవీంద్ర జడేజా బౌలింగ్‌లో అతను ఔట్ కావడంతో, వెస్టిండీస్ మూడో వికెట్ కోల్పోయింది. టెస్ట్ క్రికెట్‌లో ఇది క్యాంప్‌బెల్‌కు మొదటి సెంచరీ అయినప్పటికీ, అతని అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌లో ఇది రెండో సెంచరీ. అంతకుముందు వన్డే ఫార్మాట్‌లో అతను స్కాట్లాండ్‌పై సెంచరీ నమోదు చేశాడు. తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 10 పరుగులకే వెనుదిరిగిన క్యాంప్‌బెల్.. రెండో ఇన్నింగ్స్‌లో అద్భుతంగా ఆడి జట్టుకు కీలకమైన ఆధిక్యాన్ని అందించడంలో సహాయపడ్డాడు.



# కెప్టెన్‌గా గిల్ చెత్త రికార్డ్



టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ చెత్త రికార్డ్ నమోదు చేశాడు. 13 ఏళ్ల తర్వాత ప్రత్యర్థిని ఫాలో ఆన్ ఆడించి బ్యాటింగ్‌కు దిగిన తొలి కెప్టెన్‌గా అప్రతిష్టను మూటగట్టుకున్నాడు. వెస్టిండీస్‌తో న్యూఢిల్లీ వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్‌లో గిల్ ఈ చెత్త ఫీట్‌ను నమోదు చేశాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 518/5 భారీ స్కోర్ వద్ద డిక్లేర్ చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 248 పరుగులకు ఆలౌట్ అయింది. దాంతో టీమిండియాకు 270 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. వెంటనే వెస్టిండీస్‌ను ఫాలో ఆన్ ఆడించిన టీమిండియాకు ఆ జట్టు నుంచి అనూహ్య ప్రతిఘటన ఎదురైంది.తొలి ఇన్నింగ్స్‌లో 81.5 ఓవర్లు బౌలింగ్ చేసిన భారత బౌలర్లు తీవ్రంగా అలసిపోయారు. రెండో ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ బ్యాటర్లు ఔట్ చేసేందుకు తీవ్రంగా కష్టపడ్డారు. పిచ్ కూడా బ్యాటింగ్‌కు అనుకూలంగా మారడంతో భారత బౌలర్ల కష్టాలు రెట్టింపు అయ్యాయి. జాన్ కాంప్‌బెల్(199 బంతుల్లో 12 ఫోర్లు, 3 సిక్స్‌లతో 115), షైహెూప్(214 బంతుల్లో 12 ఫోర్లు, 2 సిక్స్‌లతో 103) సెంచరీలతో రాణించారు. ఈ ఇద్దరూ మూడో వికెట్‌కు 177 పరుగులు జోడించారు. కాంప్‌బెల్‌కు ఇదే తొలి టెస్ట్ సెంచరీ కాగా.. 8 ఏళ్ల తర్వాత షైహెూప్ మరో శతకాన్ని అందుకున్నాడు.ఈ ఇద్దరి సూపర్ బ్యాటింగ్‌తో వెస్టిండీస్ ఈ మ్యాచ్‌లో టీమిండియా ఆధిక్యాన్ని అధిగమించి.. మళ్లీ బ్యాటింగ్ చేయాల్సిన పరిస్థితిని తీసుకొచ్చింది. 93 ఏళ్ల భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే ప్రత్యర్థిని ఫాలో ఆన్ ఆడించి నాలుగో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేయడం ఇది ఐదోసారి మాత్రమే. ఇప్పటి వరకు మొత్తం 41 సార్లు ప్రత్యర్థిని ఫాలో ఆన్ ఆడించిన టీమిండియా.. నాలుగు సార్లు మాత్రమే నాలుగో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు దిగింది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక






# ఆనంద్ దేవరకొండ..తక్షకుడు

బేబి సినిమాతో సూపర్ హిట్టు కొట్టాడు ఆనంద్దేవరకొండ. ఆ తర్వాత వినోద్ అనంతోజ్ డైరెక్షన్‌లో నటించిన మిడిల్ క్లాస్ మెలోడీస్ బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకుంది. వినోద్ అనంతోజ్, ఆనంద్ దేవరకొండ కాంబోలో మరో సినిమా రాబోతుంది. ఈ ఇద్దరూ ఈ సారి విభిన్న కథాంశంతో వస్తున్నట్టు తాజాగా రిలీజ్ చేసిన పోస్టర్ చెబుతోంది. ఆనంద్ దేవరకొండ నటిస్తున్న నెట్‌ఫ్లిక్స్ ఒరిజినల్ సీరిస్ ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటిస్తూ టైటిల్, ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది. ఇందులో ఆనంద్ దేవరకొండ నక్సలైట్‌గా కనిపించబోతున్నట్టు క్లారిటీ ఇచ్చేశారు మేకర్స్. వేటగాడి చరిత్రలో జింకలు దోషులు.. అనే క్యాప్షన్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ మూవీలో లాపతా లేడీస్ ఫేం నటాన్షి గోయెల్ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రీమియర్ డేట్‌తోపాటు ఇతర వివరాలపై రానున్న రోజుల్లో క్లారిటీ ఇవ్వనుంది ఆనంద్ దేవరకొండ టీం. తిరుగుబాటు ప్రతీకార డ్రామా నేపథ్యంలో వచ్చే ఈ చిత్రంపై ఫస్ట్ లుక్‌తో అంచనాలు పెరిగిపోతున్నాయి. థియేటర్‌తో పాటు ఓటీటీలో విడుదలైన సినిమాలు కూడా ఆదరణ సొంతం చేసుకుంటోన్న విషయం తెలిసిందే. ఓటీటీ ట్రెండ్‌ను ఫాలో అవుతూ యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. ఇలా యాక్షన్ ఫిల్మ్‌తో ఓటీటీ ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఆయన ప్రధాన పాత్రలో రానున్న చిత్రం 'తక్షకుడు'. నెట్‌ఫ్లిక్స్ వేదికగా విడుదల కానుంది. వినోద్ దర్శకత్వంలో ఇది రూపొందుతోంది. 'వేటగాడి చరిత్రలో జింక పిల్లలే నేరస్థులు..' అంటూ ఓ పోస్టర్‌ను పంచుకున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించనున్నారు.

# ఒక్క ముద్దు సన్నివేశం లేదు

## తెలుసుకదా ట్రైలర్ విడుదలలో సిద్ధూ

సిద్ధు జొన్నలగడ్డ కథానాయకుడిగా రూపొందిన రొమాంటిక్ డ్రామా మూవీ 'తెలుసు కదా' రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి కథానాయికలు. కాస్ట్యూమ్ డిజైనర్ నీరజ కోన ఈ సినిమాతో దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు. ఈ మూవీ అక్టోబరు 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను సోమవారం విడుదల చేశారు ఈ నేపథ్యంలో తాజాగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. అందులో టీమ్ పంచుకున్న విశేషాలివి. సిద్ధూతో రొమాంటిక్ సినిమా తీయాలనే ఆలోచన ఎలా వచ్చిందన్న ప్రశ్నకుఈ కాన్సెప్ట్‌కు సిద్ధూ అయితేనే న్యాయం చేయగలరని అనిపించింది. ఈ సినిమా షూటింగ్ చాలా ఎంజాయ్ చేశాం అని దర్శకురాలు నీరజ కోన అన్నారు. మొదట చూపిన ప్రచార చిత్రాలకు ఇప్పుడు రిలీజ్ చేసిన వాటికి సంబంధం లేనట్లు ఉంది? కావాలనే అలాంటి పోస్టర్స్ రిలీజ్ చేశారా? అని అడగ్గా కావాలని చేసింది కాదు. సినిమా ప్రారంభించినప్పటి నుంచి ప్రచార చిత్రాలు విడుదల చేస్తూ వచ్చాం అని సిద్ధూ అన్నారు. షూటింగ్ చేసే క్రమంలో కొన్ని మార్పులు చేశాం. అందుకే అలా డిఫరెంట్‌గా ఉన్నాయి. ట్రైలర్‌తో కథను చెప్పాలని అనుకున్నాం. దీపావళికి పోటీ చాలా ఉంది. ఆ సమయంలోనే విడుదల చేయడం రిస్క్ అనిపించడం లేదా? అంటే.. రిస్క్ ఉన్నచోటే విజయం ఉంటుంది. నా గత చిత్రం అనుకున్న స్థాయిలో అలరించలేకపోయింది. ఒక సినిమా నన్ను కింద పడేస్తే.. మరొకటి టాప్‌లో చేర్చుతుందని నమ్ముతాను. ఈ సినిమాలో పాత్ర 'టిల్లు' పాత్రను పోలి ఉందా? అని అంటే...దానికి, దీనికి సంబంధం ఉండదు. ఇందులో దానికి మించిన వినోదం ఉంటుందన్నారు. ఎప్పుడూ ఇద్దరు హీరోయిన్లతో మూవీ చేస్తున్నారని ఎందుకని అడిగితే...నేను ఇప్పటివరకూ ఇద్దరు హీరోయిన్లతో చేసింది ఒకే సినిమా 'కృష్ణా అండ్ హిజ్ లేడీ'. దానిలో ముగ్గురు హీరోయిన్లు ఉన్నారు. 'టిల్లు స్క్వేర్'లో అతిథి పాత్రలో మరో హీరోయిన్ ఉన్నారంతే. లవ్ స్టోరీ కాబట్టి దానికి తగినట్లే తెరకెక్కించారు. ఇందులో ముద్దు సన్నివేశాలు లేవు. ఒక్క ముద్దు సీన్ కూడా ఉండకూడదు అని కథ చెప్పినప్పుడే నీరజకు కండీషన్ పెట్టా. ఇది ఫ్యామిలీ మూవీ. ఇద్దరు హీరోయిన్లు, దర్శకురాలు, నిర్మాత.. అందరూ మహిళలే.. వాళ్లందరితో వర్క్ చేయడం సరదాగా అనిపించింది. రాశీ ఖన్నా అయితే క్లైమాక్స్‌లో నేను చేయను అని 40 నిమిషాలు సెట్ నుంచి వెళ్లిపోయింది. 'నా బాయ్‌ఫ్రెండ్ ఇలా చేస్తే నేను అంగీకరించను' అని పక్కకి వెళ్లి కూర్చొంది. ఇది కేవలం పాత్ర అని చెప్పి తీసుకొచ్చాను. సెట్‌లో 16 మంది మహిళలు ఉండేవారు. వాళ్లందరిలో నేను ఒక్కడినే ఉండేవాడిని. ఇకపోతే సినిమా అన్నాక.. డబ్బులు వస్తుంటాయి, పోతుంటాయి.. నాకు రికవరీ అనేది ఎమోషనల్‌గా కావాలి. ఫైనాన్షియల్‌గా కాదు. రవితేజతో గతంలో ఒక సినిమా ఎ÷-లాన్ చేశాం. కానీ, అది ఆగిపోయింది. ఒకవేళ మా ఇద్దరికీ సరిపోయే కథ ఉంటే కచ్చితంగా చేస్తాం అని సిద్ధూ అన్నారు.



# నేషనల్ క్రష్ ట్యాగ్.. షిఫ్ట్ ?

నేషనల్ క్రష్ అంటే చాలు.. ఎవరికైనా రష్మిక మందన్న పేరు వెంటనే గుర్తుకొస్తుంది. నార్త్ టు సౌత్.. వరుసగా బ్లాక్ బస్టర్ హిట్స్ తో దూసుకుపోతున్న అమ్మడు.. కొన్నాళ్లుగా నేషనల్ ట్యాగ్ తో సందడి చేస్తోంది. ఇప్పుడు ఆ ట్యాగ్ షిఫ్ట్ అవుతుందా అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. కొన్ని గంటలుగా సోషల్ మీడియాలో అదే ట్రెండ్ అవుతోంది. కన్నడ బ్యూటీ రుక్మిణీ వసంత్ సప్త సాగరాలు దాటి మూవీతో తెలుగు సినీ ప్రియులకు చేరువైన విషయం తెలిసిందే. తన అందం, అభినయంతో ప్రేక్షకుల్ని మెప్పించిన అమ్మడు.. ఇప్పుడు ఓ రేంజ్ లో దూసుకెళ్తున్నారు. వరుస ఛాన్సులు అందుకుని జోరు మీద ఉన్న ఆమె.. త్వరలోనే జూనియర్ ఎన్టీఆర్ మూవీతో టాలీవుడ్ లోకి రానున్నారు. రీసెంట్ గా రిలీజ్ అయ్యి బ్లాక్ బస్టర్ గా నిలిచిన కాంతార చాప్టర్ 1లో యువరాణి పాత్రలో అదరగొట్టారు. కనకవతిగా అమ్మడి యాక్టింగ్ కు అంతా ఫిదా అయ్యారు. యువరాణిగా చూపించిన గాంభీర్యానికి అట్రాక్ట్ అయ్యారు. క్లైమాక్స్ లో తనలోని టాలెంట్ మొత్తాన్ని బయటపెట్టి ఒక్కసారిగా తనవైపునకు అందరి దృష్టిని తిప్పుకున్నారనే చెప్పాలి. దీంతో ఇప్పుడు అంతా ఆమెను నేషనల్ క్రష్ అని పిలుస్తున్నారు. సోషల్ మీడియాలో కొన్ని గంటలుగా ఆ విషయాన్ని హ్యాష్ ట్యాగ్ తో ట్రెండ్ చేస్తున్నారు. ఇంకొందరు నెటిజన్లు.. రష్మిక ఫస్ట్ నేషనల్ క్రష్ అయితే రుక్మిణీ వసంత్ సెకండ్ నేషనల్ క్రష్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. అమ్మడు పాన్ ఇండియా హీరోయిన్ అంటూ కితాబిస్తున్నారు. ఇక రుక్మిణీ వసంత్ విషయానికొస్తే.. కన్నడ మూవీ బీర్బల్ త్రయం మూవీతో సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత అప్పుడో ఇప్పుడు ఎప్పుడో సినిమాతో టాలీవుడ్ లోకి వచ్చింది అమ్మడు. కానీ సూపర్ హిట్ మూవీ సప్త సాగరాలు దాటితో తెలుగు ఆడియన్స్ కు చేరువైంది. విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు అందుకున్నారు రుక్మిణి. ఇటీవల కోలీవుడ్ యంగ్ హీరో శివ కార్తికేయన్ మదరాసితో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. తన నటనతో ఆకట్టుకున్నారు. ఇప్పుడు ఎన్టీఆర్- ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో రూపొందుతున్న డ్రాగన్ మూవీలో యాక్ట్ చేస్తున్నారు. కన్నడ స్టార్ హీరో యష్ టాక్సిక్ లో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పుడు మరిన్ని సినిమాల్లో నటించేందుకు సిద్ధమవుతున్నారు.





# సంక్రాంతికి వస్తున్నాం హిందీలో రీమేక్

తెలుగు బ్లాక్‌బస్టర్ 'సంక్రాంతికి వస్తున్నాం' ఇప్పుడు బాలీవుడ్‌లో రీమేక్ కానుందంటూ నెట్టింట పలు వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. విక్టరీ వెంకటేష్, ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి ప్రధాన పాత్రల్లో అనీల్ రావిపూడి తెరకెకక్కించిన సంక్రాంతికి వస్తున్నాం చిత్రం గత సంక్రాంతి 2025 సందర్భంగా విడుదలై భారీ విజయాన్ని అందుకుంది . దిల్ రాజు నిర్మించిన ఈ సినిమా రూ.300 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లతో ఇండస్ట్రీ హిట్ గా నిలిచింది. ఈ క్రమంలో చిత్రాన్ని బాలీవుడ్‌లో రీమేక్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు దిల్ రాజు. బాలీవుడ్ రీమేక్ స్టార్ అక్షయ్ కుమార్‌తో సంప్రదింపులు కూడా చేస్తున్నట్టు టాక్ నడుస్తుంది. అక్షయ్ కుమార్ ఇప్పటికే 'భూల్ భులయ్యా 2', 'రౌడీ రాథోర్', 'లక్ష్మీ' వంటి దక్షిణాది రీమేక్‌లతో హిట్ ట్రాక్‌లో ఉన్నారు. అయితే ఇటీవల వరుస ఎ÷-లాపులతో అక్షయ్ కుమార్ కెరీర్ ఒడిదుడుకుల్లో సాగుతోంది. ఈ సమయంలో ఆయన మళ్లీ సౌత్ ఇండస్ట్రీ సూపర్ హిట్ చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం' లాంటి కథను ఎంచుకుంటే సేఫ్ జోన్‌లో పడతాడని విశ్లేషకులు కూడా అంటున్నారు. బాలీవుడ్ ట్రేడ్ వర్గాల ప్రకారం, దిల్ రాజు ప్రస్తుతం ఈ సినిమాను హిందీలో నిర్మించేందుకు బాలీవుడ్ మేకర్స్‌తో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం . వెంకటేష్ చేసిన పాత్రకు అక్షయ్ కుమార్ సరైన ఎంపిక అని చాలా మంది భావిస్తున్నారు.తెలుగులో ఈ సినిమా విజయానికి కథ కంటే కూడా వెంకటేష్ టైమింగ్, కామెడీ టచ్, అనిల్ రావిపూడి మేకింగ్ ప్రధాన కారణాలుగా నిలిచాయి. అయితే బాలీవుడ్ ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా కథ, స్క్రీన్‌ప్లేలో మార్పులు చేయాల్సిన అవసరం ఉందని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. అలాంటివి లేకపోతే , ఈ సినిమా డిజాస్టర్ అయ్యే అవకాశం ఉందని నెటిజన్ల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# అఖండ 2 కోసం పండిట్ మిశ్రా బ్రదర్స్

తెరపై నందమూరి బాలకృష్ణ తాండవం చేస్తూ శత్రు సంహారం చేస్తుంటే, నేపథ్యంగా గంభీర స్వరంలో వినిపించే సంస్కృత శ్లోకాలు ప్రేక్షకుల్లో ఉద్రూతలూగించే అనుభూతిని కలిగిస్తాయి. అదే అనుభూతిని మళ్లీ పునరావృతం చేయడానికి సంగీత దర్శకుడు ఎస్.ఎస్. తమన్ సన్నద్ధమవుతున్నారు.'అఖండ 2: తాండవం' సినిమా కోసం తమన్ ప్రత్యేకంగా పండిట్ శ్రవణ్ మిశ్రా, పండిట్ అతుల్ మిశ్రా సోదర ద్వయాన్ని రంగంలోకి దింపారు. సంస్కృత శ్లోకాలు, వేదమంత్రాల పఠనంలో నిష్ణాతులైన వీరి స్వరాలు సినిమాలోని బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్‌కి ఆధ్యాత్మికత, మహిమాన్వితత కలగజేస్తాయన్న నమ్మకంతో తమన్ ఈ ప్రయత్నం చేసినట్లు చిత్రబృందం వెల్లడించింది.బాలకృష్ణ కథానాయకుడిగా, బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం ఆధ్యాత్మికతతో కూడిన యాక్షన్ విజువల్ స్పెక్టకిల్‌గా తెరపైకి రానుంది. సంయుక్త కథానాయికగా నటిస్తుండగా, ఆది పినిశెట్టి, హర్షాలి మల్హోత్రా కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ భారీ చిత్రాన్ని 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపి ఆచంట సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సమర్పకురాలు ఎం. తేజస్విని నందమూరి.సినీ వర్గాల సమాచారం ప్రకారం ఈ చిత్రం డిసెంబరు 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. తమన్ స్వరంలో శక్తిమంతమైన సంగీతం, మిశ్రా బ్రదర్స్ వేదోచ్చారణలు, బోయపాటి దర్శకత్వ దృక్పథం కలిసి ఈసారి బాక్సాఫీస్ వద్ద మరో అఖండ స్థాయిలో తాండవం చేయబోతున్నాయని పరిశ్రమ వర్గాల్లో చర్చ జరుగుతోంది.




# కిరణ్ అబ్బవరం 'కె-ర్యాంప్' ట్రైలర్ కు భారీ రెస్పాన్స్

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న తాజా చిత్రం 'కె-ర్యాంప్'. ఈ సినిమా ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. విడుదలైన కొద్ది సమయంలోనే యూట్యూబ్‌లో 33 లక్షలకు పైగా వ్యూస్‌ను, 86 వేలకు పైగా లైక్స్‌ను సొంతం చేసుకుని సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ట్రైలర్‌కు వస్తున్న ఈ స్పందన సినిమాపై అంచనాలను పెంచుతోంది.ఈ చిత్రంలో కిరణ్ అబ్బవరం సరసన యుక్తి తరేజ హీరోయిన్‌గా నటించింది. జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను దీపావళి పండుగ సందర్భంగా అక్టోబర్ 18న థియేటర్లలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్‌పై శివ బొమ్మాక్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.ప్రముఖ సంగీత దర్శకుడు చైతన్ భరద్వాజ్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. సతీష్ రెడ్డి మాసం సినిమాటోగ్రఫీ బాధ్యతలు చేపట్టగా, చోటా కె ప్రసాద్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైనర్‌గా, రవీంద్ర రాజా సంభాషణల రచయితగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ట్రైలర్‌కు వస్తున్న అద్భుతమైన స్పందనతో చిత్ర యూనిట్ సంతోషం వ్యక్తం చేస్తోంది. దీపావళికి థియేటర్లలోకి రానున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613